# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

వరంగల్ | సంపుటి : 2 | సంచిక : 174 | ఆదివారం | 28 - 07 - 2024 | పేజీలు : 08 | వెల : 5



## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన యువతి యువకులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209


- హాట్‌హాట్‌గా తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు
- కాంగ్రెస్ అంటేనే డోకా పార్టీగా మారిపోయిందని హరీష్ విమర్శలు
- స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన సీఎం రేవంత్
- ప్రజలు శిక్షించినా వాళ్ల ఆలోచన మరలేదు
- ఆడబిడ్డల సెంటిమెంట్ నూ దోపిడీకి ఉపయోగించుకున్నారు

## హరీష్‌రావు వ్యాఖ్యలపై సీఎం రేవంత్ గట్టి

# కౌంటర్





హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హాట్‌హాట్‌గా నడుస్తున్నాయి. శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు మధ్య మాటల యుద్ధం నడిచింది. హరీష్‌రావు వ్యాఖ్యలపై రేవంత్ గట్టి కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పాలని.. ప్రభుత్వం ప్రజల లక్ష్యంగా పని చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. ఆరు గ్యారంటీలకు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో కేటాయింపులు పెంచారు.. కానీ అసలు బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించారని విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే డోకా పార్టీగా మారిపోయిందని హరీష్ విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

అబద్ధాలతో హరీష్ రావు ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారని మండిపడ్డారు. ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే వారు నమ్మడానికి సిద్ధంగా లేరన్నారు. ప్రజలు శిక్షించినా వాళ్ల ఆలోచన మారలేదని... అదే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారన్నారు. లక్షల కోట్ల విలువైన ఔటర్ రింగ్ రోడ్డును రూ.7వేల కోట్లకే తెగనమ్మారని మండిపడ్డారు. గొర్రెల స్కీం పేరుతో కోట్ల రూపాయలు దండుకున్నారని... గొప్ప పథకం అని చెప్పిన బతుకమ్మ చీరల్లోనూ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఆడబిడ్డల సెంటిమెంట్ నూ దోపిడీకి ఉపయోగించుకున్నారన్నారు. కురుమ, యాదవుల సోదరులను అమాయకులను చేసి కోట్లాది రూపాయలు దోచుకున్నారని సీఎం వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ఖర్చు విషయంలోనూ గతంలో ఒకటి చెప్పి... ఇప్పుడు రూ.94వేల కోట్లు అని చెబుతున్నారన్నారు.

రేవంత్ సవాల్...

“బీఆర్ఎస్ ఎన్ని వేల కోట్ల విలువైన భూములు అమ్మిర్రో లెక్క తీద్దాం..అప్పుల లెక్కలు చెబుతున్నారు... కానీ అమ్ముకున్న లెక్కలు చెప్పడంలేదు.. పదేళ్లయినా పాలమూరుకు చేసిందేం లేదు. 20లక్షల కోట్లకు పైగా ఖర్చుపెట్టినా పాలమూరు ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి

మిగతా 2లో...

## కాళేశ్వరం వెళ్లి ఏం సాధించావ్ కేటీఆర్



కరీంనగర్,తెలంగాణ ముచ్చట్లు : కాళేశ్వరంకు పోయిన వాళ్ళందరూ నాస్తికులే అని.. అందుకే గుడి యొక్క సాంప్రదాయాలను పాటించ లేదని బీఆర్ఎస్ నేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... గర్భగుడి లోపలికి వెళ్లేముందు ఎలా ఉండాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలీదా అని ప్రశ్నించారు. గర్భగుడిలోకి వెళ్లే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి వెళ్లాలని గుడి వద్ద బోర్డు ఉంటుందన్నారు. దీన్ని ధిక్కరించి బీఆర్ఎస్ నేతలను గుడిలోకి వెళ్లారని విమర్శించారు. “టెంపుల్ ముందు బోర్డు

2లో

## తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



మెదక్, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ అభివృద్ధికి కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్రమంత్రి రామదాస్ అథవాలే తెలిపారు. శనివారం నాడు మెదక్ బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి రామదాస్ అథవాలే, మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామదాస్ అథవాలే మాట్లాడుతూ... కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ సామాజిక, ఆర్థిక న్యాయం దిశగా ఉందని ఉద్ఘాటించారు. సబ్ కా సాత్ సబ్‌కా వికాస్ కోసం మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.

**అందుకు ఏపీకి ఎక్కువ నిధులు**

2లో

## వైసీపీ హయాంలో సర్పంచ్‌లను వేధించారు



అమరావతి, తెలంగాణ ముచ్చట్లు : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపాధిహామీ నిధులు రూ.250కోట్లు, నీరు-చెట్టు కింద రూ.45కోట్లు విడుదల చేసినందుకు ఏపీపంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ బాలోత్సవ భవన్‌లో ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఆయన నిర్వహించారు.గతవైసీపీ ప్రభుత్వ హయాంలో పంచాయతీలకు తీరని ద్రోహం జరిగిందని, పంచాయతీ రాజ్ వ్యవస్థను కాపుడుకోవడానికి వైసీపీ హయాంలో పోరాటాలు చేసినట్లు రాజేంద్ర ప్రసాద్ చెప్పుకొచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీల నిధులు దుర్వినియోగం చేశారని రాజేంద్ర ప్రసాద్ ఆరోపించారు.పంచాయతీలకు నిధులు

2లో



## జమ్మూ కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

### ఓ సైనికుడు మృతి, మరో నలుగురికి గాయాలు..

జమ్మూ కశ్మీర్‌లోని కుప్వారా జిల్లా కమ్‌కారీ సెక్టార్‌లో పాకిస్థాన్ ‘బోర్డర్ యాక్షన్ టీమ్’ జరిపిన దాడిని భారత సైన్యం శనివారం భగ్నం చేసింది. ఇదే సమయంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఓ సైనికుడు వీరమరణం చెందగా, కెప్టెన్‌తో సహా మరో నలుగురు ఆర్మీ సిబ్బంది గాయపడ్డారు. ఈ విషయాన్ని ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో పాకిస్థాన్ చొరబాటుదారుడు కూడా మరణించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ ఉదయం కామ్‌కారి సెక్టార్‌లో ‘బోర్డర్ యాక్షన్ టీమ్’ జరిపిన దాడిని

2లో




## నీతి ఆయోగ్ సమావేశాన్ని రేవంత్ బహిష్కరించడమేంటీ.. ?

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించటంపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి తీవ్రంగా తప్పుబట్టారు. రాష్ట్రంలో కేంద్రమంత్రి శనివారం నాడు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలపై రాష్ట్ర బీజేపీ నేతలతో ప్రహ్లాద్ జోషి చర్చించారు. అనంతరం హైదరాబాద్‌లోని కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీపై ప్రహ్లాద్ జోషి తీవ్ర విమర్శలు గుప్పించారు.

**బీఆర్ఎస్ ప్రభుత్వం అబద్ధాలు చెప్పింది..**

కాంగ్రెస్ హయాంలో ఏపీ, తెలంగాణకు కలిపి రూ.5 నుంచి 6 వేల కోట్లు మాత్రమే గ్రాంట్లు వచ్చాయన్నారు. ఎన్డీయే ప్రభుత్వం రూ.26వేల కోట్లను గ్రాంటుల రూపంలో ఇచ్చిందని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయాల కోసం అబద్ధాలు చెప్పిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గత ప్రభుత్వం మాదిరి వ్యవహరిస్తే.. కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం తప్పులను సరిచేసుకోవాలని ప్రహ్లాద్ జోషి హిత

మిగతా 2లో...

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## వయోవృద్ధుల అధికార లాలస

మాతృభూమితో పాటు నాకు బాగా తెలిసిన దేశం అమెరికా. నేను మొట్టమొదట ఆ దేశాన్ని 38 సంవత్సరాల క్రితం సందర్శించాను. ఆ తరువాత అనేక సార్లు ఆ దేశానికి వెళ్లాను. చివరిసారి అక్టోబర్ 2022లో వెళ్లాను. అమెరికా అధ్యక్షుడుగా జో బైడెన్ అప్పటికి ఇంకా రెండు సంవత్సరాలు కూడా పూర్తిచేసుకోలేదు. ఆ స్వల్పకాలిక పర్యటనలో మిత్రులతో జరిపిన సంభాషణలు, నా సొంత పరిశీలనల నుంచి అమెరికా అధ్యక్షుడు తన బాధ్యతలను సమర్థంగా, ప్రశస్తంగా నిర్వహిస్తున్నారని నాకు అవగతమయింది. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షత కాలంలో రగుల్కొన్న విభేదాలు, వైషమ్యాలను అమెరికా ప్రజలు అధిగమించేందుకు బైడెన్ విశేషంగా తోడ్పడ్డారనడంలో సందేహం లేదు. అయితే తన పైబడిన వయసు, ఆరోగ్య దుర్బలతల కారణంగా బైడెన్ రెండో సారి అధ్యక్ష పదవికి ఆరాటపడకుండా ఉంటే బాగుండేది. ఏ విధంగానైనా అధికారంలో కొనసాగి తీరాలన్న ఆరాటం అమెరికా ప్రస్తుత అధ్యక్షుడి లక్షణం మాత్రమే కాదు. అధికారాన్ని, వృత్తిగత విజయాలను చవిచూసిన వ్యక్తుల స్వతస్సిద్ధ స్వభావమది. ఈ ధరిత్రిపై ప్రతి దేశంలోను అటువంటి వ్యక్తులు ఉన్నారు. భౌతిక, మానసిక సామర్థ్యాలు క్షీణిస్తున్నప్పటికీ, తమ బాధ్యతలను సమర్థంగా కాదుకదా, మామూలు స్థాయిలో కూడా నిర్వహించగలగడం అసాధ్యమని స్పష్టమవుతున్నప్పటికీ అధికార లాలస నుంచి బయటపడని నేతలు అన్ని దేశాలలోను ఉన్నారు. రాజకీయాలలోనేకాదు, ఇతర రంగాలలోను అటువంటి వ్యక్తులు ఉన్నారు. ఈ వాస్తవం మన దేశంలో క్రికెట్ అభిమానులకు బాగా తెలుసు. 35 ఏళ్ల వయసు దాటిన తరువాత క్రికెటర్లు గతంలో వలే ప్రశస్తంగా ఆడలేకపోవడం సహజం. అయితే ఈ వాస్తవాన్ని గుర్తించిన క్రికెటర్లు ఎంత మంది ఉన్నారు? ఇందుకొక మినహాయింపు సునీల్ గవాస్కర్ ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో ఉత్కృష్టంగా ఆడి టీమ్ ఇండియాకు విజయం సాధించిన తరువాత ఆయన క్రికెట్ నుంచి పూర్తిగా వైదొలిగారు. వ్యాపార వాణిజ్య రంగాలలోనూ ప్రతిభావంతులైన యువ మేనేజర్లను ప్రోత్సహించడంలో తాత్సారం చేసే కార్పొరేట్ అధిపతులు చాలా మంది ఉన్నారు. పౌర సమాజ ఉద్యమాలలో పనిచేసేవారిలో కూడా తామే సుదీర్ఘకాలం ఉన్నతస్థాయి నాయకత్వంలో కొనసాగాలని అభిలషించేవారున్నారు. ఈ అవగుణానికి మేధో రంగమూ మినహాయింపు కాదు బొంబాయి నుంచి వెలువడే సామాజిక శాస్త్రాల పత్రిక ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీ (ఈపిడబ్ల్యు) విషయాన్నే చూడండి. ఒకప్పుడు ఈ జర్నల్‌కు అంతర్జాతీయంగా విశేష పేరు ప్రఖ్యాతులు ఉండేవి. సామాజికశాస్త్రాలలో పరిశోధన చేసే ప్రతి ఒక్కరూ ఆ జర్నల్‌ను చదవుతూ ఉండేవారు. యువ పరిశోధకులు తమ పరిశోధనా పత్రాలు ఆ జర్నల్‌లో ప్రచురితం కావాలని ఆకాంక్షించేవారు. విద్యావేత్తలతో పాటు జర్నలిస్టులు, సివిల్ సర్వెంట్‌లు, ప్రజా ఉద్యమాల లోని క్రియాశీలురు కూడా ఈపిడబ్ల్యును తప్పక చదువుతుండేవారు. అయితే ఇటీవలి సంవత్సరాలలో ఆ జర్నల్ ప్రమాణాలు బాగా పడిపోయాయి. అందులో ప్రచురితమవుతున్న వ్యాసాలు, పరిశోధనా పత్రాలు గతంలో వలే కొత్త పథనిర్దేశం చేసేవిగా ఉండడం లేదు. ఒకప్పుడు మన దేశంలో సమున్నత మేధోచర్చలకు వేదికగా ఉన్న ఆ జర్నల్ ఇప్పుడు అంత ఉత్కృష్టంగా లేదు. ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీ ప్రతిష్ఠ దిగజారిపోవడానికి ప్రధాన కారణం దానిని నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులు (అమెరికా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు మాదిరిగా) జీవిత కాల సభ్యులు కావడమే. ట్రస్ట్ ప్రస్తుత సభ్యులలో అందరి కంటే చిన్న వ్యక్తి వయసు 69 ఏళ్లు కాగా పెద్దాయన వయసు 93 ఏళ్లు. ట్రస్ట్‌లోని పది మంది సభ్యులలో తొమ్మిది మంది పురుషులే. మొత్తం సభ్యుల సగటు వయసు ఇంచు మించు 80 ఏళ్లుగా ఉన్నది. మరి సామాజికశాస్త్రాలలో ఉత్కృష్ట పరిశోధనలు జరిగేది పరిశోధకులు 30 నుంచి 40 సంవత్సరాల మధ్య వయసులో ఉన్నప్పుడే కదా. జర్నల్‌ను నడిపేవారి, అందులో పరిశోధన పత్రాలు ప్రచురించే స్కాలర్ల సగటు వయసు మధ్య ఇంత వ్యత్యాసంతో ఈపిడబ్ల్యు తన ప్రతిష్ఠను పెంపొందించుకోవడం అటుంచి కనీసం నిలబెట్టుకోగలదా? ఈపిడబ్ల్యు ప్రతిష్ఠ సన్నగిల్లడం స్వయంకృతమే. నాకు తెలిసిన మరో మేధో సంస్థ గాథ ఆ ప్రతిష్ఠాత్మక జర్నల్ చరిత్రకు పూర్తిగా భిన్నమైనది. బెంగళూరులోని నేషనల్ సెంటర్ ఆఫ్ బయోలాజికల్ సైన్సెస్ (ఎన్‌సిబిఎస్) గురించి నేను ప్రస్తావిస్తున్నాను. ఈ ఉత్కృష్ట ఉన్నత విద్యా సంస్థ తొలుత టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్ (టిఐఎఫ్ఆర్) విభాగంగా ప్రభవించింది. 1940లో బాంబేలో స్థాపితమైన టిఐఎఫ్ఆర్‌లో మొదటి పదిహేనేళ్లు భౌతిక, గణితశాస్త్రవేత్తల ప్రాబల్యముండేది. 1960వ దశకంలో ప్రతిభా వంతుడైన యువశాస్త్రవేత్త ఒబైద్ సిద్దిఖి ఆ సంస్థలో చేరారు. రెండు దశాబ్దాల పాటు టిఐఎఫ్ఆర్‌లో పనిచేసిన అనంతరం సిద్దిఖి బాంబే నుంచి బెంగళూరుకు మారి అక్కడ ఒక కొత్త జీవశాస్త్ర పరిశోధనా సంస్థను నెలకొల్పారు. సామాజిక శాస్త్రవేత్తగా శిక్షణ పొందిన నాకు భారతీయ వైజ్ఞానిక ప్రపంచంతో కూడా చెప్పుకోదగిన పరిచయం ఉన్నది. మా నాన్నగారు, తాతగారితో సహా మా కుటుంబానికి చెందిన పలువురు శాస్త్రవేత్తలే. ఎన్‌సిబిఎస్ గురించి ఒక విశేషాన్ని నేను తొట్ట తొలుత చెప్పదలుచుకున్న విశేషం: నాకు తెలిసిన మరే ఇతర భారతీయ ఉన్నత విద్యా సంస్థలో కంటే ఈ పరిశోధనా సంస్థలో అధికార క్రమం కనిష్ఠ స్థాయిలో ఉండడం. విద్యావ్యాసంగాలలో సమష్టి కృషి, దాపరికం లేని విస్తృత మేధో సంభాషణలు, అందరూ అరమరికలు లేకుండా పాల్గొనే మేధో సంవాదాలు అక్కడ జరగుతాయి. సిఎస్ఐఆర్‌కు అనుబంధంగా ఉన్న 37 పరిశోధనా కేంద్రాలలో ఎన్‌సిబిఎస్‌లో ఉన్నటువంటి స్వేచ్ఛాయుత మేధో వాతావరణం చాలా వరకు లేదని చెప్పవచ్చు. ఐఐటిలలో సైతం అటువంటి స్ఫూర్తిదాయక మేధావరణం లేదు.

# తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

అన్ని వర్గాల సంక్షేమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి గ్యారెంటీ అవసరం లేకుండా ముద్ర రుణాలను రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచినట్లు వ్యాఖ్యానించారు. ఉజ్వల యోజన పథకం ద్వారా ఇంటింటికీ గ్యాస్ అందిస్తున్నామని చెప్పారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం ద్వారా పేదలకు 3 కోట్ల ఇల్లు ఇచ్చామని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వానికి అన్ని రాష్ట్రాలు సమానమేనని వివరించారు. దేశంలోని 85 శాతం మంది పేదల కోసం మోదీ సర్కార్ పనిచేస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని లేకపోవడంతో ఎక్కువ నిధులు కేటాయించామని పేర్కొన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు ఒక్క ఎంపీ సీటు రాలేదని బీజేపీకి 8 ఎంపీలను ఇచ్చారని తెలిపారు. సౌత్ ఇండియాలో ఎన్డీయే మెజార్టీ స్థానాలు సాధించిందని.. అందులో తెలంగాణ, ఆంధ్రప్రదేద్ రాష్ట్రాలు ఉన్నాయని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వానికి ఎలాంటి ఢోకాలేదని.. ఐదేళ్లు మోదీ నేతృత్వంలో పనిచేస్తామని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం తమ పార్టీ పనిచేస్తుందని రామదాస్ అథవాలే పేర్కొన్నారు.

సీఎం రేవంత్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు

నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి పోకున్నా రాష్ట్రానికి రావాల్సిన నిధులు వస్తాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. కేంద్రం రూ.26 వేల కోట్లను కేటాయించిందని రాష్ట్ర బడ్జెట్ సమావేశంలోనే ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారని గుర్తుచేశారు. సీఎం రేవంత్ అవగాహన లేకుండా కేంద్ర బడ్జెట్‌పై మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మారుస్తున్నామని బట్టకాల్చి మీదేసి కాంగ్రెస్ సీట్లు పెంచుకుందని ఆరోపించారు. నెహ్రూ తర్వాత మోదీ మూడేళ్లు వరుసగా ప్రధాని అయ్యారని గుర్తుచేశారు. నాలుగోసారి గెలిచేందుకు మోదీ సర్కార్ ముందుకు సాగుతోందని వివరించారు. తెలంగాణ పేరు వచ్చిందా.. అని అడుగుతున్నారని.. సీఎం కొడంగల్‌కు కేటాయించిన నిధుల్లాగే మెదక్ నియోజకవర్గానికి కూడా రూ.4, 600 కోట్లు ఇవ్వాలి కదా అని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు.

రేవంత్‌పై ప్రహ్లాద్ జోషి ఆగ్రహం

మరోవైపు.. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించటంపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి తీవ్రంగా తప్పుబట్టారు. రాష్ట్రంలో కేంద్రమంత్రి శనివారం నాడు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలపై రాష్ట్ర బీజేపీ నేతలతో ప్రహ్లాద్ జోషి చర్చించారు. అనంతరం హైదరాబాద్‌లోని కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీపై ప్రహ్లాద్ జోషి తీవ్ర విమర్శలు గుప్పించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం అబద్ధాలు చెప్పింది..

కాంగ్రెస్ హయాంలో ఏపీ, తెలంగాణకు కలిపి రూ.5 నుంచి 6 వేల కోట్లు మాత్రమే గ్రాంట్లు వచ్చాయన్నారు. ఎన్డీయే ప్రభుత్వం రూ.26వేల కోట్లను గ్రాంటుల రూపంలో ఇచ్చిందని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయాల కోసం అబద్ధాలు చెప్పిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గత ప్రభుత్వం మాదిరి వ్యవహరిస్తే.. కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ది చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం తప్పులను సరిచేసుకోవాలని ప్రహ్లాద్ జోషి హితవు పలికారు.

# కాళేశ్వరం వెళ్లి ఏం సాధించావ్ కేటీఆర్

కనపడలేదా..కళ్ళు దొబ్బినాయా కేటీఆర్" అంటూ మండిపడ్డారు. అసలు కేసీఆర్ కొడుకు కేటీఆర్ దేవుడిని నమ్ముతారా.. ఆయన అతి పెద్ద నాస్తికుడు అంటూ వ్యాఖ్యలు చేశారు. గుడికి వెళ్లిన వారిలో సంగం మంది నాస్తికులే కాబట్టి అక్కడి సాంప్రదా యాలను పాటించలేదని మండిపడ్డారు. ఇది పూర్తి హిందూ ధర్మాన్ని అవమానించినట్లే అని అన్నారు. తాము ఉన్నామని చెప్పుకోడానికి బీఆర్ఎస్ ఇన్ని పాట్లు పడుతోందన్నారు. కాళేశ్వరం సందర్శించి ఏం సాధించారని ప్రశ్నించారు. తప్పు జరలేదు అన్న విషయాన్ని కూడా చెప్పలేకపోయారన్నారు. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టుకోలేకపోయారని ఎద్దేవా చేశారు. అక్కడకు వెళ్లి కేవలం దేవుడిని అవమానించడం తప్ప సాధించింది ఏమీ లేదన్నారు. హిందూ సమాజానికి బీఆర్ఎస్ క్షమాపణలు చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

**కేటీఆర్ ఒప్పుకున్నట్టేనా?**

ఎన్డీఎస్ఏకు పోలవరంపై లేని శ్రద్ధ కాళేశ్వరంపై ఎందుకన్న కేటీఆర్ వ్యాఖ్యలపై బండి మండిపాడ్డారు. కాళేశ్వరంలో తప్పు జరిగిందని కేటీఆర్ ఒప్పుకున్నట్టేనా అని ప్రశ్నించారు. పోలవరానికి కాళేశ్వరంకు లింక్ ఎందుకు అని అడిగారు. పోలవరంలో తప్పు జరిగితే.. ఫిర్యాదు చెయ్యి కేటీఆర్ అని అన్నారు. కాళేశ్వరంలో కేసీఆర్ లక్ష కోట్లు తిన్నారని దుయ్యబట్టారు. అవకాశం ఉంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బీఆర్ఎస్ కలిసినా ఆశ్చర్యపోనవసరం లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ గురించి ప్రజల్లో చర్చ లేదన్నారు. ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా బీఆర్ఎస్‌ను వీడుతున్నారన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒక్కటయ్యారని... బీజేపీ ఎమ్మెల్యేలు హీరోలుగా ఫైట్ చేశారన్నారు. వికసిత్ భారత్ అజెండాగా నీగి ఆయోగ్ సమావేశం ఈరోజు జరగబోతోందని తెలిపారు. 2047 భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యంగా ఈ సమావేశం జరుగుతోంది. అన్ని రాష్ట్రాలు ఇందులో పాల్గొని సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇందులో పాల్గొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. అసెంబ్లీ వేదికగా కేంద్రాన్ని దూషించారు కాబట్టే.. తిరిగి మొహం చెల్లక నీతి ఆయోగ్ సమావేశానికి కాంగ్రెస్ హాజరుకావడంలేదని అన్నారు. ఇది ముమ్మాటికి తెలంగాణ రాష్ట్రాన్ని నష్టాన్ని చేకూరుస్తుందని కేంద్రమంత్రి వెల్లడించారు..

# హరీష్‌రావు వ్యాఖ్యలపై సీఎం రేవంత్ గట్టి కౌంటర్

కారణం వీళ్లు కాదా? రంగారెడ్డి జిల్లాను ఎడారిగా మార్చారు. గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నా. రంగారెడ్డి జిల్లాపై నిర్లక్ష్యం వహించారు. రంగారెడ్డి జిల్లా ఆస్తులు అమ్ముకున్నారు కానీ జిల్లాకు సాగు నీరు ఇవ్వలేదు. ప్రజలు బీఆర్ఎస్‌కు గుండుసున్నా ఇచ్చినా బుద్ధి మారకుండా ఇలా మాట్లాడటం సరైంది కాదు. మీరు నిజాయితీ పాలన అందించి ఉంటే... బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్స్, గొర్రెల పంపిణీపై విచారణకు సిద్ధంగా ఉన్నారో లేదో చెప్పాలి" అంటూ సీఎం సవాల్ విసిరారు.

కేసీఆర్‌కు ఎందుకంత కక్ష

అర్థవంతెనమైన చర్చకు తమకు అభ్యంతరం లేదన్నారు. ఊక దంపుడు ఉపన్యాసాలు, తప్పుడు ప్రచారానికి వేదిక కాదన్నారు. గొర్రెల పేరు మీద రూ.700 కోట్ల అవినీతి జరిగిందని తెలిపారు. ఏసీబీ మీద మీదనే విచారణ చేస్తే రూ.700 కోట్లు అని తేలిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించారని.. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఏకంగా ఉరి తీశారని.. అయినా వారి తీరు మారలేదన్నారు. పాలమూరు మీద కేసీఆర్‌కు ఎందుకు కక్ష అని ప్రశ్నించారు. అక్కడి ప్రాజెక్టులు ఎందుకు కట్టలేదన్నారు. రంగారెడ్డి ఆస్తులు, భూములు అమ్ముకున్నారు కానీ చేవెళ్ల ప్రాజెక్ట్‌ను ఎందుకు కట్టలేదు అంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

# వైసీపీ హయాంలో సర్పంచ్‌లను వేధించారు

ఇవ్వకుండా తమను ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించకుండా వారిని వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ హయాంలో తాము ఎన్నో ఉద్యమాలు చేసినట్లు ఆయన చెప్పుకొచ్చారు. తమ ఉద్యమాలు ఫలించి ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారం చేపట్టాకే నిధులు విడుదల చేసి తమను ఆదుకున్నట్లు రాజేంద్ర ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

16డిమాండ్లతో ముఖ్యమంత్రికి మెమోరాండం..

సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీల గౌరవ వేతనం పెంచేందుకు అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. పంచాయతీలకు సంబంధించి16డిమాండ్లతో కూడిన మెమోరాండంను ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఇచ్చినట్లు ఆయన తెలిపారు. దగ్గుపాటి ప్రసాద్ ఎమ్మెల్యే కావడానికి గత ప్రభుత్వం పంచాయతీరాజ్ నిధులను పక్కదారి పట్టించిందని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా పనిచేసిన తనను ఎమ్మెల్యేగా గెలిపిం చేందుకు ఛాంబర్ సభ్యులు కృషి చేశారంటూ ఎమ్మెల్యే జి.శంకర్ భావోద్వేగానిలోనయ్యారు. కార్యక్రమానికి హాజరైన శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్‌తోపాటు అనంతపురం ఎమ్మెల్యే, రాప్తాడు ఎంపీపీగా పనిచేసిన ప్రసాద్‌ను సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.

# జమ్మూ కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. ఓ సైనికుడు మృతి, మరో నలుగురికి గాయాలు..

అప్రమత్తమైన భారత ఆర్మీ దళాలు విఫలం చేశాయని అక్కడి ఉన్నాతాధికారులు ప్రకటించారు.

కాల్పుల మధ్య

గంటల తరబడి జరిగిన భీకర కాల్పుల మధ్య ఇద్దరు చొరబాటుదారులు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి పారిపోయారని వర్గాలు తెలిపాయి. ఉత్తర కశ్మీర్ జిల్లాలోని ట్రెహ్‌గామ్ సెక్టార్‌లోని కుంకడి పోస్ట్ సమీపంలోని ఫార్వర్డ్ పోస్ట్‌పై ముగ్గురు చొరబాటుదారుల బృందం గ్రెనేడ్ విసిరి కాల్పులు జరిపిందని అధికారులు తెలిపారు. ఆ క్రమంలోనే సమాచారం అందుకుని అప్రమత్తమైన భారత సైనికులు ప్రతీకారం తీర్చుకున్నారు. ఆ తరువాత ఇరుపక్షాల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు సైనికులు గాయపడ్డారు. వారిలో ఒకరు ఆ తర్వాత మరణించారని అధికారులు వెల్లడించారు. గాయపడిన నలుగురు సైనిక సిబ్బందిని కెప్టెన్ సహా బేస్ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన సైనికుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది.

# నీతి ఆయోగ్ సమావేశాన్ని రేవంత్ బహిష్కరించడమేంటీ.. ?

**అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్**

అద్భుతమైన బడ్జెట్‌ను మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మోదీ సారథ్యంలో ప్రపంచంలో ఐదో ఆర్థిక శక్తిగా భారత్ నిలిచిందని అన్నారు. అన్నీ రాష్ట్రాలకు మౌలిక వసతుల కల్పనలో ప్రాధాన్యత ఇచ్చామని వివరించారు. ఈ ఏడాది రూ.5వేల కోట్లకు పైగా రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయించామని తెలిపారు. రూ.48వేల కోట్ల రోడ్డు ప్రాజెక్టులు తెలంగాణలో నడుస్తున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయిస్తే మరిన్ని రోడ్లను విస్తరణ చేస్తామని అన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్‌ను నిలపడానికి కృషి చేస్తున్నామని ప్రహ్లాద్ జోషి వ్యాఖ్యానించారు.

# అక్బరుద్దీన్‌కు మాట ఇస్తా... నాలుగేళ్లలో పూర్తి చేస్తాం

దశలో 78 కి.మీ మెట్రో ప్రాజెక్టు కోసం కేంద్రానికి నివేదిక సమర్పించామన్నారు. నాలుగేళ్లలో ఓల్డ్ సిటీ మెట్రో పనులు పూర్తి చేసే బాధ్యత తమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

అక్బరుద్దీన్‌కు మాట ఇస్తున్నా....

“అక్బరుద్దీన్ ఆరోపణల్లో వాస్తవం లేదు.. ఎన్నికల ప్రచారంలో చిన్నపిల్లలను ప్రచారంలో వినియోగించారని అమిత్ షా, కిషన్ రెడ్డిపై ఫిర్యాదు చేసేందే కాంగ్రెస్. ఎవరు ఔనన్నా కాదన్నా మోదీ దేశానికి ప్రధానమంత్రి... ఆయన రాష్ట్రాలన్నింటికి పెద్దన్నలాంటి వారు. గుజరాత్, బీహార్‌లా తెలంగాణకు నిధులు ఇవ్వాలని ఆయన్ను కోరాం. వివక్ష చూపకుండా పెద్దన్నలా వ్యవహరించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేసాం. ఈ మాటలు నేను ఎక్కడో చెవిలో చెప్పలేదు. ఆదిలాబాద్ సభలో అందరి ముందే చెప్పా. రాజకీయ ప్రయోజనం కోసం కాదు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే మోదీని పెద్దన్నలా వ్యవహరించాలని చెప్పా. ఓల్డ్ సిటీని ఇస్తాంబుల్ చేస్తామని మేం మాటలతో కాలయపన చేయం. అక్బరుద్దీన్‌కు నేను మాట ఇస్తున్నా. 2029 ఎన్నికల నాటికి మెట్రో రైల్‌లో ఓల్డ్ సిటీలో తిరుగుతాం.. మేం ఏం చెప్పామో అది చేసి తీరుతాం. కేంద్రం నిధులు ఇచ్చినా. ఇవ్వకపోయినా ఓల్డ్ సిటీ మెట్రో పూర్తిచేస్తాం” అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ




మక్తల్, తెలంగాణ ముచ్చట్లు: లయన్స్ క్లబ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో లయన్ శరణప్ప కుమారుడు అంబ్రేశ్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలు, రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు డీవీ చారి తెలిపారు. అనంతరం అంబ్రేశ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, సేవా కార్యక్రమాలు చేపట్టడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అంబాదాస్ రావు, రమేష్ రావు, గవినోళ్ల జైపాల్ రెడ్డి, మామిళ్ల పృథ్వీరాజ్, శరణప్ప, రవికుమార్ గౌడ్, ఇతరులు అజయ్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చటి మొక్కలతోనే బావి తరాలకు భవిష్యత్తు



మక్తల్, తెలంగాణ ముచ్చట్లు: మండల పరిధిలోని చిట్యాల గ్రామంలోనీ పాఠశాల ఆవరణలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయురాలు బి సవిత మరియు ఉపాధ్యాయ బృందం, ఫీల్డ్ అసిస్టెంట్ మొయినుద్దీన్ సుమారు 100 మొక్కలు పాఠశాల ఆవరణలో నాటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సవిత మాట్లాడుతూ,వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని, తద్వారనే బావితారలకు మంచి భవిష్యత్ అందించగలమని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ వారి ఇంటి, ముందు వారి పంట పొలాలలో ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరి చొప్పున మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాలని, నాటడంతో పాటు, వాటి సరంక్షణ బాధ్యతను తీసుకోవాలని, పచ్చటి మొక్కలు నాటడమంటే భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విధుర్ కుమార్, రవీందర్ రెడ్డి, వరలక్ష్మి లతో పాటు గ్రామస్తులు దత్తు, మౌలాలి, మహేష్, ఆదెప్ప, సుశీలమ్మ, తిరుపతమ్మ సరోజమ్మ,అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నం పోర్టుకు అతిపెద్ద సరకు రవాణా నౌక



విశాఖపట్నం, తెలంగాణ ముచ్చట్లు : ఇది 300 మీటర్ల పొడవు, 50 మీటర్ల వెడల్పు, 18.46 మీటర్ల డ్రాఫ్ట్ (నీటిమట్టం నుంచి నౌక లోతు) కలిగి ఉంది. ఇప్పటి వరకు భారతీయ పోర్టులకు వచ్చిన అతిపెద్ద సరకు రవాణా నౌక ఇదేనని పోర్టు అధికారులు తెలిపారు. ఇది పశ్చిమ ఆఫ్రికాలోని గబాన్ నుంచి 1,99,900 టన్నుల మాంగనీస్ తో చేరుకోగా విశాఖ పోర్టులో 1,24,500 టన్నులు అన్లోడ్ చేశారు. బోత్రా షిప్పింగ్ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ నౌక, సరకు నిర్వహణ ఏజెంట్ గా సేవలందిస్తోంది. ఈ షిప్మెంట్ విశాఖ పోర్టు, బోత్రా షిప్పింగ్ సర్వీసెస్ కు ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందని పోర్టు ఛైర్మన్ ఎం.అంగముత్తు అభివర్ణించారు.

# శ్రీ గ్లోబల్ లో వేడుకగా బోనాల సంబరం

## -బోనాలతో, పోతురాజుల విన్యాసాలతో వేడుకలు
## - అమ్మవారికి బోనాలు సమర్పించిన విద్యార్థులు




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలైన బోనాల సంబురాన్ని చింతకాని మండలం నాగులవంచ లో శ్రీ గ్లోబల్ పాఠశాలలో శనివారం వేడుకగా నిర్వహించారు. కొత్త బోనాల మట్టి కుండలో నైవేద్యాన్ని వండి బోనాల కుండపై ప్రమిదను ఉంచి బోనాల కుండలతో వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు పాఠశాలకు చేరుకున్నారు. బృందాలుగా బోనాలతో పాఠశాలకు చేరుకున్న విద్యార్థులు బోనాలు నెత్తిన పెట్టుకొని పురవీధులలో ప్రదర్శనగా అమ్మవారి గుడి వద్దకు చేరుకున్నారు. పాఠశాల విద్యార్థులు పోతురాజు వేషధారణలో ప్రత్యేక అలంకరణతో చేతిలో చంద్రకోల పట్టుకొని బోనాల ప్రదర్శనకు ముందు నడిచారు. సాంప్రదాయ దుస్తుల్లో బోనాలతో ఉన్న విద్యార్థులు , పాఠశాల ఉపాధ్యాయినీలు అమ్మవారికి బోనాలను సమర్పించారు. ప్రత్యేకంగా సెట్టింగ్ లో అమ్మవారిని ఉంచి చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు నిర్వహించి అమ్మవారికి బోనాల మొక్కలు చెల్లించారు. బోనాలు నెత్తిన పెట్టుకున్న ఉపాధ్యాయినీలు ప్రదర్శనలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా బోనాల సంబురాలు లో పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఈ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని బోనాల వేడుకలు ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలోనే తెలంగాణ బోనాల వేడుకకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేసేందుకే పాఠశాలలో బోనాల వేడుకలు , బతుకమ్మ ఉత్సవాలు తదితర తెలంగాణ ప్రత్యేక పర్వదినాలను జరుపుతున్నామని దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. తరతరాలుగా మన రాష్ట్ర సంస్కృతిలో భాగమైన బోనాల వేడుకల సాంప్రదాయాన్ని కొత్త తరం కూడా విశిష్టతను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు మన రాష్ట్ర ప్రత్యేక సంబురాలు గురించి తమ పిల్లలకు తెలియజేసి సాంప్రదాయాల నిర్వహణలో భాగస్వాములు అయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

## - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
## - కూసుమంచిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కూసుమంచి మండలం పాలేరులో డ్రెయినేజీల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. అనంతరం జుజ్జుల్ రావు పేటలో, తురకగూడెం నుంచి కిష్టాపురం వరకు, తురకగూడెం నుంచి చింతల తండా గ్రామాల వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కూడా మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

**కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ..**

మధ్యాహ్నం 12:30 గంటలకు కూసుమంచి లోని క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తారని తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్ లో జరిగే సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభ కు , ఎస్ ఆర్ కన్వెన్షన్ లో జరిగే శేషు కుమార్ సంవత్సరీకానికి మంత్రి హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా సాయంత్రం 5:30 గంటలకు చింతకాని మండలం జగన్నాధపురంలో కోలేటి సూర్య ప్రకాష్ రావు కుటుంబాన్ని పరామర్శిస్తారని తెలిపారు. సాయంత్రం 6:30 గంటలకు ఖమ్మంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద ఖలీల్ తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదారుస్తారని తెలిపారు. మంత్రి పాల్గొనే ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# బిఆర్ఎస్ హయాంలో 5వేల మందికి డబుల్ పెన్షన్లు

## ఆధారాలతో బయటపెడతానన్న మంత్రి సీతక్క

హైదరాబాద్,జూలై27 : తెలంగాణ అసెంబ్లీలో మాటల యుద్ధం నడిచింది. బడ్జెట్ పై ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇందుకు ధీటుగా ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు, మంత్రులు అంతే ధీటుగా సమాధానమిచ్చారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అవినీతి అక్రమాలు జరిగాయని వాటన్నిటిని సరిచేస్తూ వస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో ఎన్నో అవకతవకలు జరిగాయని తెలిపారు. 5 వేల మందికి డబుల్ పెన్షన్లు ఇచ్చారని చెప్పారు. అలాంటి వారి జాబితాను కూడా ప్రకటిస్తామని అన్నారు. ఆనాడు దివాళా తీయించి, అక్రమాలు చేసిన వారు ఇప్పుడు మాట్లాడుతున్న తీరు దారుణం అంటూ విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలకు హరీశ్ రావు స్పందిస్తూ తాము సరిగ్గా చేయలేదు కాబట్టే ప్రజలు తమను ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని చెప్పారు.

# దళిత ముఖ్యమంత్రి హామీ ఏమయ్యింది

## - చీల్చి చెండాడుతానన్న ఆయన ఎక్కడ
## - హరీష్ రావుకు కోమటిరెడ్డి కౌంటర్

హైదరాబాద్,జూలై27 : తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా కాంగ్రెస్ , బీఆర్ఎస్ నేతల మధ్య మాటలయుద్ధం నడుస్తోంది. మంత్రి కోమటిరెడ్డి, మాజీ మంత్రి హరీశ్ ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. కోమటిరెడ్డిని హాఫ్ నాలెడ్జ్ అని హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ప్రజలకు కోమటిరెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. దీనిపై సీరియస్ అయిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి...అసలు హరీశ్ కు నాలేడ్జే లేదని కౌంటర్ ఇచ్చారు. ఆకారాం పెరిగింది కానీ తెలివి లేదన్నారు. హరీశ్ క్షమాపణ చెప్పాలని అన్నారు. 24 గంటల కరెంట్ ఎక్కడ ఇచ్చారో హరీశ్ చెప్పాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. నల్లగొండ జిల్లాలో ఓ సబ్‌స్టేషన్ పరిశీలనకు వెళ్లి లాగ్ పరిశీలిస్తే బండారం బయటపడిందని అన్నారు. దీంతో సబ్‌స్టేషన్లలో ఆనాటి ప్రభుత్వం లాగ్ బుక్కులను లాగేసుకుందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దళితుడిని సీఎంను చేస్తానన్న కేసీఆర్ ఎందుకు చేయలేద న్నారు. డబుల్ ఇల్ల సంగతేంటని ప్రశ్నించారు. హరీశ్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. కేసీఆర్ రాలేకనే హరీశ్ ను సభకు పంపించారని చెప్పారు. సభలో ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతానన్న కేసీఆర్ సభకు రాలేదన్నారు. కేంద్ర బడ్జెట్ పై కేసీఆర్ ఎందుకు స్పందించలేదన్నారు. అబద్దాలు, గారడీలంటేనే బీఆర్ఎస్ అని చెప్పారు. హరీష్ రావు బ్జడెట్ పై కాకుండా రాజకీయాలు సభలో మాట్లాడుతున్నారని అన్నారు. ఉద్యమంలో కేసీఆర్ దళితున్ని సీఎం చేస్తా అన్నారు. దళితున్ని సీఎం చేయకపోతే తలనరుక్కుంటా అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. బడ్జెట్‌పై చీల్చి చెండాడుతా అన్నారు కేసీఆర్.. ఈరోజు ఏం చీల్చుతారో అని నేను అసెంబ్లీకి వచ్చాను కానీ కేసీఆర్ రాలేదన్నారు. కేసీఆర్‌కు సభకు రావాలంటే భయం.. అందుకే వీళ్లను పంపాడన్నారు. గతంలో హరీష్ రావు ఒక డమ్మీ మంత్రి అన్నారు. కేసీఆర్ సభుకు రాలేక హరీష్ రావును పంపారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు వచ్చి పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల కరెంట్ ఎక్కడిచ్చారో చెప్పాలని ప్రశ్నించారు.

# మేడిగడ్డపై దుష్ప్రచారం తగదు

## మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,జూలై27: వ్యవసాయంపై ఒక్క మంత్రికి కూడా అవగాహన లేదని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఆంధ్రా బాసుల మోచేతి నీళ్లు తాగిన వీళ్లకు తెలంగాణ గురించి ఏం తెలుసని ఎద్దేవా చేశారు. కృష్ణా, గోదావరి నదులు ఆంధ్రా కోసమే పుట్టినట్లు గతంలో పాలకులు వ్యవహరించారని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. నీళ్లు ఎలా లిఫ్ట్ చేయాలో తెలిసే కేసీఆర్ కన్నెపల్లి వద్ద పంప్ హౌస్ నిర్మించారన్నారు. మేడిగడ్డకు ఏదో జరిగిందని ప్రభుత్వం చెబుతున్నది. ఇప్పుడు మేడిగడ్డ వద్ద 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయని చెప్పారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, సింగూరు ప్రాజెక్టులు నీళ్లు లేక ఎండిపోతున్నాయని చెప్పారు. కోదాడ, సూర్యపేట నియోజకవర్గాల్లో రైతులు నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారని వెల్లడించారు. ఎన్‌డీఎస్ఏ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సాకులు చెబుతున్నదని విమర్శించారు. ప్రభుత్వానికి నీళ్లు ఇచ్చే ఉద్దేశం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరంపై నాటకాలు ఆడుతున్నాయన్నారు. ఎన్‌డీఎస్ఏ హైదరాబాద్ రాకుండా ఢిల్లీ నుంచే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పినట్లు రిపోర్ట్ ఇచ్చిందని విమర్శించారు.

# బీవీఎన్ లో ఘనంగా ఆషాఢ బోనాల సంబరాలు




మక్తల్ ,తెలంగాణ ముచ్చట్లు: పట్టణంలోని భారతీ విద్యా నికేతన్ పాఠశాలలో ఆషాఢమాస బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సాంప్రదాయ వస్త్రధారణలో సుందరంగా అలంకరించుకుని, బోనాలు నెత్తిన పెట్టుకొని నృత్యాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నాగిరెడ్డి, ఛైర్మన్ కిరణ్, ప్రిన్సిపాల్ రాఘవేంద్ర రావు, వైస్ ప్రిన్సిపాల్ అరవింద్, లీడ్ కో ఆర్డినేటర్ బి.శ్వేతా రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ లో వేడుకగా బోనాల సంబురం

## -బోనాలతో, పోతురాజుల విన్యాసాలతో వేడుకలు
## - అమ్మవారికి బోనాలు సమర్పించిన విద్యార్థులు





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలైన బోనాల సంబురాన్ని స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం వేడుకగా నిర్వహించారు. కొత్త బోనాల మట్టి కుండలో నైవేద్యాన్ని వండి బోనాల కుండపై ప్రమిదను ఉంచి బోనాల కుండలతో వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు పాఠశాలకు చేరుకున్నారు. బృందాలుగా బోనాలతో పాఠశాలకు చేరుకున్న విద్యార్థులు బోనాలు నెత్తిన పెట్టుకొని పురవీధులలో ప్రదర్శనగా అమ్మవారి గుడి వద్దకు చేరుకున్నారు. పాఠశాల విద్యార్థులు పోతురాజు వేషధారణలో ప్రత్యేక అలంకరణతో చేతిలో చంద్రకోల పట్టుకొని బోనాల ప్రదర్శనకు ముందు నడిచారు. సాంప్రదాయ దుస్తుల్లో బోనాలతో ఉన్న విద్యార్థులు , పాఠశాల ఉపాధ్యాయినీలు అమ్మవారికి బోనాలను సమర్పించారు. ప్రత్యేకంగా సెట్టింగ్ లో అమ్మవారిని ఉంచి చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు నిర్వహించి అమ్మవారికి బోనాల మొక్కలు చెల్లించారు. బోనాలు నెత్తిన పెట్టుకున్న ఉపాధ్యాయినీలు ప్రదర్శనలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా బోనాల సంబురాలు లో పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని బోనాల వేడుకలు ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలోనే తెలంగాణ బోనాల వేడుకకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేసేందుకే పాఠశాలలో బోనాల వేడుకలు , బతుకమ్మ ఉత్సవాలు తదితర తెలంగాణ ప్రత్యేక పర్వదినాలను జరుపుతున్నామని కృష్ణ చైతన్య పేర్కొన్నారు. తరతరాలుగా మన రాష్ట్ర సంస్కృతిలో భాగమైన బోనాల వేడుకల సాంప్రదాయాన్ని కొత్త తరం కూడా విశిష్టతను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు మన రాష్ట్ర ప్రత్యేక సంబురాలు గురించి తమ పిల్లలకు తెలియజేసి సాంప్రదాయాల నిర్వహణలో భాగస్వాములు అయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# భట్టి బడ్జెట్ ఒక రాజకీయ ప్రసంగం

## - ఆదాయాం చూపకుండా కేటాయింపులు
## - ఎక్సైజ్ ఆదాయం గతం కన్నా మిన్నగా చూపారు
## - అభూత కల్పనలతో మసిపూసి మారేడుగాయ
## - బడ్జెట్ ప్రసంగంలో హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,జూలై27, తెలంగాణ ముచ్చట్లు : మల్లు భట్టివిక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఒక రాజకీయ ప్రసంగంలా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఆదాయాం చూపకుండా కేటాయింపులు చేశారు.ఎక్సైజ్ ఆదాయం గతం కన్నా మిన్నగా చూపారు. అభూత కల్పనలతో మసిపూసి మారేడుగాయ చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన బాగాలేదని మాటలు చెబితే సరిపోతుందా అని ప్రశ్నించారు. రూ.4.5 లక్షలు లేని జీఎస్డీపీని రూ.14 లక్షలకు తీసుకెళ్లింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. అసెంబ్లీలో బడ్జెట్పై సాధారణ చర్చను ఆయన ప్రారంభించారు. గత ప్రభుత్వ పాలన బాగాలేదని ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. పదేండ్ల పాలనలో ఉన్న సమాచారాన్ని తొలగించారు. కంప్యూటర్ నుంచి తొలగిస్తారేమో కానీ, ప్రజల మెదడు నుంచి తొలగించలేరని పేర్కొన్నారు. అక్షరాలను తొలగిస్తారేమో కానీ, అనుభవాల్ని తొలగించలేరన్నారు. బీఆర్ఎస్ శ్రమను, కాంగ్రెస్ ఎనిమిది నెలల డ్రామాలను ప్రజలు చూస్తున్నారని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ మొత్తం అవాస్తవాలతో నిండి ఉంది. ట్యాక్స్ రెవెన్యూ ఎక్కువ వస్తుందని బడ్జెట్లో పెట్టారు. పన్నేతర ఆదాయంలో రూ.35 వేల కోట్లు వస్తుందని చూపించారు. ఎలా వస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. విధానాల రూపకల్పన కంటే బీఆర్ఎస్ను తిట్టడంపైనే ఎక్కువ దృష్టిపెట్టారన్నారు. గతంలో రుణమాఫీ కోసం భూములు అమ్మితే భట్టివిక్రమార్క, శ్రీధర్బాబు విమర్శించారు. ఇప్పుడు రూ.10 వేల కోట్ల విలువ చేసే భూములు అమ్మి నిధులు సమీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మీ మాటపై గౌరవం ఉంటే భూములు అమ్ముకునే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సాధ్యంకాని తరహాలో ఆదాయం ఎక్కువ చూపించారని, తప్పనిసరి ఖర్చులను తక్కువ చేసి చూపించారన్నారు. ఏకకాలంలో రుణమాఫీ అన్నారు. బడ్జెట్లో రూ.26 వేల కోట్లు మాత్రమే వస్తున్నది. ఆలస్యం అయిందని రైతుల నుంచి వడ్డీ వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఆలస్యం చేసి వడ్డీ భారాన్ని రైతులపై మోపుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 200 వందల పింఛన్ ఇస్తే బీఆర్ఎస్ పాలనలో రూ.2వేలకు పెంచామని తెలిపారు. అధికారంలోకి రాకముందు రూ.4 వేలు పింఛన్ ఇస్తామన్నారు. ఆ 4 వేల పింఛన్ ఇంకా నాలుక మీదనే ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర బడ్జెట్ అవాస్తవాలతో నిండి ఉంది. ట్యాక్స్ రెవెన్యూ ఎక్కువ వస్తుందని బడ్జెట్లో పెట్టారు. విధానాల రూపకల్పన కంటే మమ్మల్ని తిట్టడంపైనే ఎక్కువ దృష్టి పెట్టారు. నాన్ ట్యాక్స్ రెవెన్యూలో రూ.35 వేల కోట్లు వస్తుందని బ్జడెట్లో చూపారు. తప్పనిసరి ఖర్చులను తక్కువ చేసి చూపారు. ఏకకాలంలో రుణమాఫీ అన్నారు. బ్జడెట్లో రూ.26 వేల కోట్లు మాత్రమే వస్తోంది. ఆలస్యం అయిందని వడ్డీ రైతుల నుంచి వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఆలస్యం చేసి వడ్డీ భారాన్ని రైతులపై మోపుతోందని హరీశ్రావు విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డి హాఫ్ నాలెడ్జ్తో మాట్లాడుతున్నారని హరీశ్ రావు అన్నారు. గతంలో డబ్బులిచ్చి టీపీసీసీ తెచ్చుకున్నారని అనలేదా అని ప్రశ్నించారు. బస్సులు సరిపోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. బస్సులు లేని 15 వందల గ్రామాలకు బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర సన్నాలకు మాత్రమేనని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. తెలంగాణలో 90 శాతం దొడ్డు వడ్లు పండిస్తారని, దొడ్డు రకానికి బోనస్ ఇవ్వాలన్నారు.గృహజ్యోతిపథకంలో ఇబ్బందులున్నాయని, యువ వికాసం పథకంపై బ్జడెట్లో అసలు చర్చే లేదన్నారు. చేయూత గురించి ప్రభుత్వం మాటైనా మాట్లాడటం లేదని విమర్శించారు.

# ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేయాలి

## -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :సీతారామ, ఎన్ఎస్పి ప్రాజెక్టుల లింక్ కెనాల్ పనుల పురోగతిని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏన్కూరు మండలం హిమాంనగర్ వద్ద శనివారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సహకారంతో ఎర్త్ వర్క్స్ పూర్తయినట్లు, స్ట్రక్చర్ ల పనులు తుది దశలో ఉన్నట్లు మంత్రి తెలిపారు. సుమారు 70 కోట్ల ఖర్చుతో లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టని ఆయన తెలిపారు.

పనులు ఆగకూడదని, లేబర్, మెషినరీ పెంచి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. యుద్ధప్రాతిపదికన పనులు కొనసాగించి, ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నాటికి పనులు పూర్తి అయ్యేలా కార్యాచరణ చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి

## రెండో ప్రమాద హెచ్చరిక జారీ

భద్రాచలం,జూలై27తెలంగాణ ముచ్చట్లు : భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు 52.1 అడుగుకు చేరుకుంది. ప్రస్తుతం రెండో ప్రమాద హెచ్చరిక అమల్లో ఉంది. 53 అడుగులకు చేరుకుంటే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. భద్రాచలం నుంచి చుట్టుపక్కల ప్రాంతాలకు రవాణా స్తంభించింది. దుమ్ముగూడెం వెళ్లే రహదారిలో ప్రధాన రహదారులు నీట మునగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక ఏఎంసీ కాలనీ చుట్టుపక్కల బ్యాక్ వాటర్ చేరుకోవడంతో బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. ప్రమాద స్థాయిలో వరద ప్రవాహం ఉండడంతో క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ ప్రకటించారు. ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఇప్పటికే సూచించారు. లోతట్టు ప్రాంత వాసులను సురక్షిత సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టారు. కాగా, గోదవారి ఉధృతితో దుమ్ముగూడెం, పర్ణశాల వద్ద గోదావరి నీటిమట్టం 25 అడుగులు దాటింది. దీంతో భద్రాచలం, దుమ్ముగూడెం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. సున్నంబట్టి రోడ్డుపైకి గోదావరి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇంబ్బందులు ఎదుర్కొంటున్నారు. భద్రాచలంలోని ఏఎంసీ కాలనీ శివారులో ఇండ్లలోకి వరద నీరు చేరింది.

# నగర మౌలిక సదుపాయాలకు రూ.10 వేల కోట్లు

## – నగరానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిందేమిటి
## – మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,జూలై27తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ బడ్జెట్లో హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలకు రూ.10 వేల కోట్లు కేటాయించినందుకు సీఎం రేవంత్రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. నగర అభివృద్ధికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిధులు కేటాయించినట్లు చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ నగరం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారని చెప్పారు. గతంలో టూరిజం మంత్రిగా ఉన్న ఆయన నగరానికి ఒక్క రూపాయి తీసుకురాలేదని విమర్శించారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కిషన్రెడ్డి ఎన్ని నిధులు తెస్తారో చెప్పాలి. ఎంపీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న నగరానికి రూపాయి తీసుకురాలేని వాళ్లకు కేంద్ర మంత్రులుగా ఉండే అర్హత లేదు. కేంద్రం తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చింది. కేంద్రం నిధులు ఇవ్వలేదని మేం అంటుంటే.. భాజపా వాళ్లు మా దిష్టిబొమ్మలు తగులబెడుతున్నారు. కిషన్రెడ్డి అఖిలపక్షాన్ని మోదీ వద్దకు తీసుకువెళ్తే రావడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. విభజన హామీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత భాజపా ప్రభుత్వంపై ఉంది. హైదరాబాద్ నగరానికి కేంద్రం ఏం ఇస్తుందో కిషన్రెడ్డి చెప్పాలి. బలహీన వర్గాల రిజర్వేషన్లకు ఇబ్బందులు లేకుండానే గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెళ్తాం. కేంద్ర బ్జడెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయం నేపథ్యంలో నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్లకుండా నిరసన తెలుపుతున్నాం. కాంగ్రెస్ హయాంలోనే ఎల్లంపల్లి పూర్తి అయింది. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టకపోవడంతో మనకు నష్టం జరిగింది. విహారయాత్రలకు వెళ్లినట్లు కాళేశ్వరం ప్రాజెక్టుకు భారాస నేతలు వెళ్లారు. రైతులను కాపాడే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# వాక్ఫ్ బోర్డు భూమినిముస్లిం మైనారిటీ ప్రార్ధనస్థలం కు కేటాయించాలి



తూర్కయంజాల్, తెలంగాణ ముచ్చట్లు : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోఇంజాపూర్ గ్రామలోని సర్వే నెంబర్ 247 లో 1.27 ఎకరాల వాక్ఫ్ బోర్డు భూమిని ఇతరులకు కేటాయించకుండా, ముస్లిం మైనారిటీ ప్రార్ధనలకు కేటాయించాలని తుర్కయంజాల్ మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్ పాషా, ఆధ్వర్యంలో శనివారం భువనగిరి నియోజకవర్గం పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో మొహమ్మద్ రహీం, మొహమ్మద్ బురాన్, మొహమ్మద్ మజర్, మొహమ్మద్ శరీఫ్, పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

# వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.2లక్షల కోట్లు

**- బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యం - తెలంగాణకు కేటాయింపులు లేవనడం అసంబద్ధం - ఆదాయ,వ్యవయాలకు పొంతనలేని తెలంగాణ బడ్జెట్ - నీతి యాఓగ్ భేటీకి వెళ్లకపోవడం రేవంత్ తప్పు - మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్**

కరీంనగర్,జూలై27తెలంగాణ ముచ్చట్లు : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు లేవన్న విమర్శలో నిజం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మహిళలు, యువత, రైతు బడ్జెట్ అని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.రెండు లక్షల కోట్లు, యూత్ ఎంప్లాయిమెంట్, స్కిల్ డెవలప్‌మెంట్ కోసం లక్షా నలభైఎనిమిది వేల కోట్లు, మహిళల అభివృద్ధికి మూడు కోట్లు, గ్రామీణ అభివృద్ధి కోసం రెండు లక్షల ఆరవై ఆరువేల కోట్లు కేంద్ర బడ్జెట్లో కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు కేటాయింపులు జరిగాయన్నారు. రాబోయే ఐదేళ్లలో 20లక్షల మంది యువతీయువకులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని బడ్జెట్‌లో స్పష్టం చేసింది. ఉన్నత విద్యను చదివే విద్యార్థులు పది లక్షల వరకు రుణసహాయాన్ని అందించనుందన్నారు. మూడు కోట్ల మహిళా బడ్జెట్లో లక్షల మంది తెలంగాణ మహిళల కు ఉపాధి కలిగే అవకాశం ఉందన్నారు. 20లక్షల వరకు గల ముద్ర రుణాలు తెలంగాణ రాష్ట్రానికి కూడా వర్తిస్థాయన్నారు. ప్రధానమంత్రి అవాస్ యోజన కింద గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నిర్మించే మూడు కోట్ల ఇళ్లలో తెలంగాణకు లక్షల ఇళ్లు వస్తాయని ఆయన తెలిపారు.కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్, కాంగ్రెస్ 6 గ్యారంటీలు గాడిద గుడ్డు అని ఎద్దేవా చేశారు. 6 గ్యారంటీలను అమలు చేయలేక కేంద్రాన్ని బద్నాం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి డుమ్మా కొట్టడం దుర్మార్గమన్నారు. కేసీఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి నడుస్తున్నట్లుంది. సీఎం తీరు తెలంగాణకు పెద్ద నష్టం. భారత్‌ను నంబర్ వన్‌గా తీర్చిదిద్దడం, కేంద్ర రాష్ట్ర సంబంధాలను బలోపేతం చేయడం నీతి ఆయోగ్ సమావేశం లక్ష్యం. ముఖ్యమంత్రికి ముఖం చెల్లకనే నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్లలేదు. కాంగ్రెస్, భారాస నేతలు అవకాశవాదులు. అసెంబ్లీలో రెండు పార్టీలు కలిసే భాజపాకు వ్యతిరేకంగా తీర్మానం చేసింది నిజం కాదా? అవకాశమొస్తే కాంగ్రెస్‌లో భారాస విలీనమవడం ఖాయం అని ఎద్దేవా చేశారు. బ్రోకర్లకు కమీషన్లు ఇచ్చి మర్చంట్ బ్యాంకర్స్ ద్వారా అధిక వడ్డీలకు వేల కోట్లు అప్పు తెచ్చే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసిందని మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. అధిక వడ్డీలకు అప్పు తీసుకువస్తే రాష్ట్ర ప్రజలపై మోయలేని భారం పడబోతుందన్నారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ జరపాల్సిందేనని చెప్పారు. కాళేశ్వరంపై ఆ రెండు పార్టీలు కలిసి డ్రామాలాడుతున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్‌పై కేంద్రాన్ని నిధులు అడిగిన రాష్ట్ర ప్రభుత్వం.. బడ్జెట్లో ఎందుకు భారీ నిధులు కేటాయించలేదో సమాధానం చెప్పలేదని బండి సంజయ్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పైనా బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ఇచ్చిన హామీలకు సంబంధించి బడ్జెట్ ఎలాంటి కేటాయింపులు చేపట్టలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఆదాయానికి, వ్యయానికి పొంతనే లేదన్నారు. కాంగ్రెస్ 420 హామీలకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు. రుణమాఫీకి 30 వేల కోట్లు అవసరమని చెప్పి.. కేవలం 15 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. రైతు భరోసా ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రధాని ఫోటో పెట్టి తీరాల్సిందే అని స్పష్టం చేశారు. రాష్ట్రానికి సహకరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని మరోసారి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను మీరు చేయవద్దని బండి సంజయ్ హితవుపలికారు. కాళేశ్వరంకు పోయిన వాళ్ళందరూ నాస్తికులే అని.. అందుకే గుడి యొక్క సాంప్రదాయాలను పాటించలేదని బీఆర్ఎస్ నేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారు. గర్భగుడి లోపలికి వెళ్లేముందు ఎలా ఉండాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలీదా అని ప్రశ్నించారు. గర్భగుడిలోకి వెళ్లే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి వెళ్లాలని గుడి వద్ద బోర్డు ఉంటుందన్నారు. దీన్ని ధిక్కరించి బీఆర్ఎస్ నేతలను గుడిలోకి వెళ్లారని విమర్శించారు. టెంపుల్ ముందు బోర్డు కనపడలేదా..కళ్ళు దొబ్బినాయా కేటీఆర్ అంటూ మండిపడ్డారు. అసలు కేసీఆర్ కొడుకు కేటీఆర్ దేవుడిని నమ్ముతారా.. ఆయన అతి పెద్ద నాస్తికుడు అంటూ వ్యాఖ్యలు చేశారు. గుడికి వెళ్లిన వారిలో సంగం మంది నాస్తికులే కాబట్టి అక్కడి సాంప్రదాయాలను పాటించలేదని మండిపడ్డారు. ఇది పూర్తి హిందూ ధర్మాన్ని అవమానించినట్లే అని అన్నారు. తాము ఉన్నామని చెప్పుకోవ డానికి బీఆర్ఎస్ ఇన్ని పాట్లు పడుతోందన్నారు. కాళేశ్వరం సందర్శించి ఏం సాధించారని ప్రశ్నించారు. తప్పు జరలేదు అన్న విషయాన్ని కూడా చెప్పలేకపోయారన్నారు. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టుకోలేకపోయారని ఎద్దేవా చేశారు.

అక్కడకు వెళ్లి కేవలం దేవుడిని అవమానించడం తప్ప సాధించింది ఏమీ లేదన్నారు. హిందూ సమాజానికి బీఆర్ఎస్ క్షమాపణలు చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఎన్డీఎస్ఏకు పోలవరంపై లేని శ్రద్ధ కాళేశ్వరంపై ఎందుకన్న కేటీఆర్ వ్యాఖ్యలపై బండి మండిపడ్డారు. కాళేశ్వరంలో తప్పు జరిగిందని కేటీఆర్ ఒప్పుకున్నట్టేనా అని ప్రశ్నించారు. పోలవరానికి కాళేశ్వరంకు లింక్ ఎందుకు అని అడిగారు. పోలవరంలో తప్పు జరిగితే.. ఫిర్యాదు చెయ్యి కేటీఆర్ అని అన్నారు. కాళేశ్వరంలో కేసీఆర్ లక్ష కోట్లు తిన్నారని దుయ్యబట్టారు. అవకాశం ఉంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బీఆర్ఎస్ కలిసినా ఆశ్చర్యపోనవసరం లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ గురించి ప్రజల్లో చర్చ లేదన్నారు. ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా బీఆర్ఎస్‌ను వీడుతున్నారన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒక్కటయ్యారని... బీజేపీ ఎమ్మెల్యేలు హీరోలుగా ఫైట్ చేశారన్నారు. వికసిత్ భారత్ అజెండాగా నీగి ఆయోగ్ సమావేశం ఈరోజు జరగబోతోందని తెలిపారు. 2047 భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యంగా ఈ సమావేశం జరుగుతోంది. అన్ని రాష్ట్రాలు ఇందులో పాల్గొని సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇందులో పాల్గొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. అసెంబ్లీ వేదికగా కేంద్రాన్ని దూషించారు కాబట్టే.. తిరిగి మొహం చెల్లక నీతి ఆయోగ్ సమావేశానికి కాంగ్రెస్ హాజరు కావడంలేదని అన్నారు. ఇది ముమ్మాటికి తెలంగాణ రాష్ట్రాన్ని నష్టాన్ని చేకూరుస్తుందని కేంద్రమంత్రి వెల్లడించారు.. కొంత మంది మంత్రుల భాషను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. విమర్శలు చేయాలి తప్ప వ్యంగ్య వ్యాఖ్యలు సరికాదని.. గత ప్రభుత్వం మాదరిగా ఇప్పటి ప్రభుత్వంలోని మంత్రులు కూడా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి బీజేపీపై విమర్శలు గుప్పిస్తారన్నారు. కేంద్ర సహకారాన్ని కేసీఆర్ తీసుకోలేదని.. అందుకు రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని కొత్త అసెంబ్లీ సాక్షిగా మంత్రులే దుయ్యబట్టారని తెలిపారు. గత పదేళ్లుగా కేసీఆర్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ మాట్లాడలేదన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం పదిలక్షల నిధులను కేటాయించిందని వెల్లడించారు.

గత ఏడాది తెలంగాణ పర్యాటనలో భాగంగా పలు జిల్లాలో అనేక అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడి కేంద్రం నుంచి కాకుండా పక్క రాష్ట్రాల నుంచి ఎక్కువ ధరకు కేసీఆర్ కరెంట్‌ను కొనుగోలు చేశారని మండిపడ్డారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ కూడా కేంద్రానికి సహకారం అందిస్తారా? లేక గత ప్రభుత్వం మాదిరిగానే ఎక్కువ ధరకు విద్యుత్‌ను కొనుగోలు చేస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కేటీఆర్ అహంకారం ఏమాత్రం తగ్గలేదన్నారు. గతంలో షాడో సీఎంగా ఉన్న నువ్వు.. వరంగల్ టెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటు చేసినప్పుడు సిరిసిల్లలో టెక్స్‌టైల్ పార్క్ పెట్టాలని కేంద్రాన్ని గతంలో ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. నిన్నటి రాష్ట్ర బడ్జెట్‌లో సిరిసిల్ల రాష్ట్ర పరిశ్రమపై ఎందుకు ప్రస్తావించలేదని నిలదీశారు. తెలంగాణకు కేంద్రం ఎంతో చేసినప్పటికీ నిన్నటి అసెంబ్లీలో కేంద్రానికి వ్యతిరేకంగా శాసనసభ తీర్మానం చేయడం దుర్మార్గమన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమా?.. లేక కోట్లాటలా అని ప్రశ్నించారు. కేసీఆర్ పంథాన్నే నేడు కాంగ్రెస్ సర్కార్ పాటిస్తోందని విరుచుకుపడ్డారు.



## మహిళల కోసమే ఈ పథకం

విశాఖపట్నం,తెలంగాణ ముచ్చట్లు : మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన అనేక పథకాలు అమలు చేస్తోంది. అలాంటి వాటిలో 'ప్రధానమంత్రి విశ్వకర్మ సిలై మెషీన్ యోజన' కూడా ఒకటి. దీని ద్వారా అర్హులైన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. మహిళలు దరఖాస్తు చేసుకుంటే, వాటిని పరిశీలించి ప్రభుత్వం కుట్టు మిషన్లు మంజూరు చేస్తుంది. పూర్తి వివరాలకు https://pmvishwakarma.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించగలరు.

## జీలకర్ర నీటిని త్రాగటం వలన ఉపయోగాలు



విశాఖపట్నం, తెలంగాణ ముచ్చట్లు : జీలకర్ర నీటిలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ మైక్రోబియల్ ఔషధ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది శరీరాన్ని డిటాక్సిఫై చేయడంలో సహాయపడుతుంది. జీలకర్ర వాటర్ తాగితే.. జీవక్రియ మెరుగుపడుతుంది, ఆకలి కలిగించే హార్మోన్లను నియంత్రిస్తుంది. ఈ వాటర్ తాగితే బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుంది.

**ఎలా తయారు చేసుకోవాలి..?**

రాత్రి పడుకునే ముందు 1 టీస్పూన్ జీలకర్రను 1 గ్లాసు నీటిలో నానబెట్టండి. ఈ నీటిని ఉదయాన్నే వడపోసి ఖాళీ కడుపుతో తీసుకోండి.

## ఐఐటీ రాజస్థాన్ లో సీటు సాధించిన నాగలక్ష్మి ని సన్మానించిన శ్రీ ప్లే స్కూల్ యాజమాన్యం




తుర్క యంజాల్, తెలంగాణ ముచ్చట్లు : ఒక పేదింటి ఆడబిడ్డ నాగలక్ష్మి ఐఐటి రాజస్థాన్ లో సీటు సాధించడం అభినందనీయమని కౌన్సిలర్లు బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి, బొక్క రవీందర్ రెడ్డిలు అన్నారు.శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్‌లోని శ్రీ ప్లేస్కూల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపల్ శ్రీలత ఆధ్వర్యంలో ఐఐటీ రాజస్థాన్‌లో సీటు సాధించిన నాగలక్ష్మిని శ్రీ ప్లే స్కూల్ లో ఘనంగా సన్మానించి ల్యాప్‌టాప్ ను బహూకరించారు. అలాగే గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణత సాధించిన శరత్‌చంద్రారెడ్డిని కూడా శాలువా కప్పి సత్కరించారు. గ్రూప్-1 మెయిన్స్‌కు సహకారంగా రూ.50వేలు ఆర్థిక సాయం చేశారు.ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ ప్రవీణ్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ కాలనీ ప్రెసిడెంట్ గోవర్ధన్, రమేష్ చారి, సురేష్, నాగరాజు, వర్మ, శ్రీనివాస్, అర్జున్‌రావు, సంతోష్, పవన్ నాయక్ మకత్‌లాల్, రాము, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జొన్నల వారి మోడీ గ్రామంలో అంజమ్మ పూరిపాక షార్ట్ సర్క్యూట్

**పరామర్శించిన బందరు జనసేన పార్టీ ఇన్చార్జ్ బండి రామకృష్ణ**





మచిలీపట్నం,తెలంగాణ ముచ్చట్లు : :తాళ్లపాలెం పంచాయతీ పరిధిలోని జొన్నల వారి మోడీలో అడ్డాల అంజమ్మ పూరిపాక షార్ట్ సర్క్యూట్ కారణం గా నిన్న అర్ధరాత్రి అగ్నికి ఆహుతి అయి కట్టుబట్టల తో వృద్ధాప్యంలో ఉన్న అంజమ్మ ప్రాణాలతో బయటపడింది విషయం తెలుసుకున్న జనసేన పార్టీ కుటుంబ సభ్యులు జొన్నల సూర్య,బోట్ల నాగబాబు దివిమహేశ్, పెద్దిరాజులు, అడ్డాలవెంకన్న,ఈవననరసింహ,పీతలనాగేశ్వర రావు జన సేన పార్టీ ఇంచార్జ్ బండిరామకృష్ణ దృష్టికి తెచ్చారు. స్పందించిన రామకృష్ణ వెంటనే అంజమ్మ ను పరామర్శించి జన సైనికులు నాగబాబు,సూర్య, మహేష్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి దేవా సహకారంతో అంజమ్మకు 15వేలరూపాయలు నగదు నిత్యవసరాలు అందజేశారు.గ్రామ విఆర్ఓతో ప్రభుత్వపరంగాఅందాల్సిన ఆర్థిక సహాయాన్ని అందించి పక్కాగృహ నిర్మాణానికి ఏర్పాటు చేయాలని కోరారు జరిగిన సంఘటనను మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మరియు మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకెళ్తామని బండిరామకృష్ణ అన్నారు.

## పెందుర్తి లో చిన్నారుల కిడ్నాప్ కేసును పోలీసులు చేదించారు

**- కిడ్నాపర్ ను అదుపులో తీసుకుని రిమాండ్ కు తరలించారు పెందుర్తి పోలీసులు**



విశాఖపట్నం, తెలంగాణ ముచ్చట్లు : ఒడిస్సా గంజాం జిల్లా కాళికట్ ప్రాంతానికి చెందిన మినతి ప్రధాన్ పిల్లలతో పెందుర్తి నియోజకవర్గం, నరవలో కూలి పనులు చేసు కుంటూ నివాసం ఉంటోంది అదే రాష్ట్రనికి చెందిన ముద్దాయి వాసు దేవ జెల్లీ కూడా నరవలో ఉంటూ కూలీపనులు చేసుకుంటున్నాడు తల్లి మినతి ప్రధాన్ కు ఒక సోదరి ఉంది కొద్దిపాటి పరిచయంతో నిందితుడు ఆమె సోదరిని తనకు ఇచ్చి వివాహం చెయ్యమని కోరాడు. అందుకు ఆమె నిరాకరించడంతో ఈ నెల 18 న మినతి ప్రధాన్ పిల్లలు ఇద్దరినీ కిడ్నాప్ చేసి తరలించుకుపోయాడు తల్లి అదే రోజు సాయంత్రం కూలి పని అనంతరం ఇంటికి వొచ్చి చూసే సరికి ఇద్దరు పిల్లలు కనపడక పోయేసరికి ఒడిస్సా కు వెళ్లి అక్కడ కళ్లికోట పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసింది వెంటనే అక్కడ పోలీసులు జీరో ఎఫ్.ఐ.అర్.నమోదు చేసి పెందుర్తి పోలీసులకు కేసును బదలాయించారు ఇక్కడ పోలీసులు కేసు నమోదు చేసి ఈ నెల 22 న ఎస్.ఐ.సింహాచలం, ఇతర బృందాలను ఒడిస్సాకు పంపారు నిందితుడు ఒక్క ఫోన్ కాల్ అదారంగా కిడ్నాపర్ ను అదుపులోకి తీసుకొని పెందుర్తికి తరలించారు పిల్లలను తల్లికి అప్పొజెప్పారు పోలీసులు ఈ కేసును చేదించిన పెందుర్తి సిఐ, ఎస్.ఐ.సింహాచలం వారి బృందాన్ని ఏ.సి.పి.అభినందించారు.

# నేడు రాజేంద్రనగర్ లో బోనాలు

- అమ్మవారి బోనాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైన దేవాలయాలు..
- అమ్మవారికి నైవేద్యాలు,బోనాల సమర్పణ
- విద్యుత్ కాంతులతో ముస్తాబైన ఆలయాలు
- భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు



రాజేంద్రనగర్, తెలంగాణ ముచ్చట్లు : రాజేంద్రనగర్ సర్కిల్ ప్రజలు భక్తిశ్రద్దలతో నిర్వహించుకునే బోనాల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆషాడ బోనాలు ఉత్సవాలను పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు పూర్తి చేశారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి,అత్తాపూర్,రాజేంద్రనగర్,సులేమాన్ నగర్,శాస్త్రిపురం డివిజన్లలోని అమ్మవారి ఆలయాలు ఆషాడమాస బోనాల ఉత్సవాలకు ముస్తాబయ్యాయి.నిర్వాహకులు అమ్మవారి ఆలయాలను విద్యుత్ కాంతులతో,రంగురంగుల పువ్వులతో సర్వాంగసుందరంగా అలంకరించారు. మైసమ్మ,పోచమ్మ,శ్రీ రేణుకా ఎల్లమ్మ, ఈదమ్మ,నల్లపోచమ్మ ఆలయం,కట్టమైసమ్మ, ముత్యాలమ్మ,కల్ కోల్ మైసమ్మ,అంబయమ్మ, భూలక్ష్మమ్మ ఆలయాల్లో బోనాల ఉత్సవాలు జరుగనున్నాయి.బోనాల పండుగకు ముందు రోజు నుంచే ఆలయాల వద్ద భక్తుల రద్దీ కొనసాగుతుంది. ఆలయాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రాజేంద్రనగర్,మైలార్ దేవ్ పల్లి, అత్తాపూర్ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.బోనాల ఉత్సవాలు ముగిసిన అనంతరం సోమవారం తొట్టెల,పలారంబండ్ల ఊరేగింపు కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు యువకులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.ఎలాంటి ఆటంకాలు లేకుండా బోనాల ఉత్సవాలను నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని పలు దేవాలయాల కమిటీ సభ్యులు తెలిపారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో రహదారుల మరమ్మతులు,శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో దేవాలయాల పరిసరాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ వెల్లడించారు.

## జలశక్తి అభియాన్ ను పకడ్బందీగా అమలు చేయాలి

### -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ముచ్చట్లు : భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా చేపడుతున్న జలశక్తి అభియాన్ కార్యక్రమాన్ని 'క్యాచ్ ద రైన్, వేర్ ఇట్ ఫాల్స్, వెన్ ఇట్ ఫాల్స్'ను పకడ్బందీగా నిర్వహించాల ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. శనివారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరం లో జలశక్తి అభియాన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో క్యాచ్ థ రైన్ వెన్ ఇట్ ఫాల్స్ అంశం పై కేంద్రం ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం తీసుకోవాల్సిన చర్యల పై సమావేశంలో చర్చించారు . ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జల్ శక్తి అభియాన్ అనేది దేశంలో నీటి భద్రత మరియు నీటి సంరక్షణను నిర్ధారించే లక్ష్యంతో భారత ప్రభుత్వం యొక్క ప్రధాన కార్యక్రమం అని, నీటి సంరక్షణ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం, నీటి సేకరణను ప్రోత్సహించడం మరియు నీటి నిల్వ ,పంపిణీ కోసం మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ఈ కార్యక్రమం లక్ష్యం అని అన్నారు. జిల్లాలో ఉన్న నీటి వనరుల ట్యాంకుల సరిహద్దులో ఎలాంటి ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో సామూహిక ఇంకుడు గుంతలు నిర్మాణం, వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణం, అటవీ పునరుద్ధరణ వంటివి చేపట్టాలని తెలిపారు. జిల్లాలో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి జలశక్తి అభియాన్ క్యాచ్ థ రైన్ క్యాంపెయిన్ చేపట్టాలన్నారు. వర్షపు నీరు వృధా కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో అవగాహన పెంచాలని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలు అమలు చెయ్యాలని తెలిపారు. జల శక్తి అభియాన్ లో భాగంగా చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ చర్యలు, వాటర్ షెడ్ల అభివృద్ధి, అడవుల పెంపకం, నీటి మేనేజ్మెంట్ చర్యలు విస్తృతంగా చేపట్టాలని అన్నారు. మహిళా సంఘాలు, ప్రజలను భాగస్వామ్యం చెయ్యాలని , గ్రామసభల ద్వారా గ్రామాలలో నీటి సంరక్షణ పనులను గుర్తించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి కిష్ట గౌడ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కే చంద్రశేఖర్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ విద్యా చందన, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, నీటి పారుదుల శాఖ ఈ ఈ అర్జున్ రావు, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్ రవి, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, పాల్వంచ ఇల్లందు మణుగూరు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వేయించాలని కమిషనర్ కు వినతి పత్రం



తుర్కయంజాల్, తుర్కయంజాల్ పాత గ్రామంలో గుంతలు పడి, కంకర తేలిన రోడ్డుపై ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బచ్చగళ్ళ రమేష్, పల్స శ్రావణ్ కుమార్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.సందర్భంగావారు మాట్లాడుతూ చాలా రోజులుగారోడ్డు మరమ్మతు దశలోనేఉండడంతో,ప్రజలు వాహనదారు లు ప్రమాదాల బారినపడుతున్నారని,వెంటనే సి.సి రోడ్డు వేయించాలన్నారు.



## మైలార్ దేవులపల్లిలో డ్రగ్స్ కలకలం

- గోవా నుంచి డ్రగ్స్ సరఫరా
- 100 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం..
- నలుగురు అరెస్టు

రాజేంద్రనగర్, తెలంగాణ ముచ్చట్లు : నగర శివారు రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవులపల్లి డివిజన్ లో డ్రగ్స్ కలకలం సృష్టించింది. 100 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు.డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడలోని ఫ్రెండ్స్ కాలనీలో ఓ ఇంట్లో సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు దాడులు నిర్వహించి తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా 100 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు.ముంబాయికి చెందిన ఓ యువకుడితో పాటు మరో ముగ్గురు అరెస్టు చేశారు. వీరు గోవా నుంచి డ్రగ్స్ తక్కువ ధరకు తీసుకొచ్చి ఇక్కడ ఎక్కువ రేటుకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.నలుగురు నిందితులపై ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మానస వికాస్ స్కూల్లో ఘనంగా ఆషాడ మాస బోనాల వేడుకలు

### అలరించిన చిన్నారుల వేషధారణ



భద్రాద్రి, తెలంగాణ ముచ్చట్లు : స్థానిక ప్రగతి నగర్ లోని మానస వికాస్ స్కూల్లో శని వారం ఆషాడ మాసపు ప్రత్యేక బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణా రాష్ట్ర పండుగ అయినటువంటి బోనాల పండుగను పురస్కరిం చుకుని స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు అమ్మవార్ల, పోతు రాజు వేషధారణలో అలరిం చారు. స్కూల్ కరెస్పాండెంట్ గోగినేని కవిత ఆధ్వర్యంలో స్కూల్ నుండి అమ్మవారి గుడి వరకు బోనాలతో మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లారు. అమ్మవారికి బోనం సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కో కరెస్పాండెంట్ గోగినేని భార్గవ్ కుమార్, ప్రిన్సిపల్ శ్రీవాణి,ఇతర ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకుడు కొదుమూరి మల్లికార్జునరావు



హైదరాబాద్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో గౌరవ వైరా శాసనసభ్యులు శ్రీ మాలోత్. రాందాస్ నాయక్ గారి నివాస గృహంలో మండల టిఆర్ఎస్ నాయకుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు కొదుమూరి మల్లికార్జునరావు గారిని పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డాల్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొదుమూరి శ్రీనివాసరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సెక్రటరీ కొదుమూరి.దయాకర్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జనరల్ సెక్రటరీ, జిల్లా ఆర్యవైశ్య రాజకీయ కమిటీ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు కొత్తగూడెం మాజీ వార్డ్ కౌన్సిలర్ కొలిపాక రాజేంద్రప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు



## పాల్వంచ త్రివేణి పాఠశాలతో అంగరంగ వైభవంగా బోనాల జాతర ఉత్సవాలు

భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ముచ్చట్లు : పాల్వంచ పట్టణం లోని దమ్మపేట సెంటర్లో గల త్రివేణి పాఠశాలలో అంగరంగ వైభవంగా అమ్మవారి బోనాల సంబురాలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ జి. కవిత ల పర్యవేక్షణలో పాఠశాలలోని పలు తరగతులకు సంబంధించిన విద్యార్థినులు అమ్మవార్ల వేషధారణతో అలరించారు. పాఠశాల ప్రాంగణాన్ని మామిడి తోరణాలతో, రంగవల్లులతో అలంకరించి, పూజాధికాలు నిర్వహించారు. ప్రత్యేకంగా తయారు చేసిన బోనంతో అమ్మవారికి నైవేద్యంపెట్టారు.పోతురాజుల విన్యాసాల తో కూడిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అమ్మల గన్న అమ్మ, ఆది పరాశక్తి అయిన అమ్మ వారి దీవెనలు, ఆమె చల్లని చూపులు అందరి మీద ఉండాలని ఘనంగా పూజలు చేసారు. ఈ సందర్భంగా ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ జి వీరేంద్ర చౌదరి , సి. ఆర్. ఓ మురళీకృష్ణ పాఠశాలలోని విద్యార్థులకు వారి తల్లిదండ్రలకు, పాఠశాల సిబ్బందికి బోనాల పండుగ శుభాకాంక్ష తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల బోధనా సిబ్బంది, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలం వద్ద మూడవ ప్రమాద హెచ్చరిక జారి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్






భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ముచ్చట్లు : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకారంగా గోదావరి పరివాహక ప్రాంతంలో వరద ప్రవాహం క్రమేపి పెరుగుతూ వస్తున్నదని ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల పట్టణం వద్ద 27.07.24 సాయంత్రం 4:16 గంటలకు నీటి ప్రవాహం 53 అడుగుల స్థాయికి చేరుకోవడంతో మూడవ ప్రమాద హెచ్చరికను జారీ చేసినట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలని చెప్పారు. అధికార యంత్రాంగం, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రజలు ఇళ్ళ నుండి బయటకి రావొద్దని, అత్యవసర సేవలకు కంట్రోల్ రూము నంబర్లు కు కాల్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## మెదడు వాపు నివారణకు టీకాలు




తూర్కయంజాల్, తెలంగాణ ముచ్చట్లు : దోమ కాటుతో వచ్చే వ్యాధుల్లో మెదడు వ్యాపు కూడా ఒకటి అని 1-5 ఏళ్ల పిల్లలు, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 5-15ఏళ్ల పిల్లలకు ఈ టీకాలు వేయించాలని బిజెపి కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని ఉమరా?న్ అంగన్వాడి కేంద్రంలో మెదడు వాపు టీకా కేంద్రాన్ని శ్రీలత అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మెదడువాపు నివారణకు అంగన్వాడి కేంద్రం తీసుకువచ్చి టీకాలు వేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు స్వరూప, ఆశ వర్కర్లు కవాడపు మాధవి, వనమాల భాగ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్ సానం మంగమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : చాట్లపాక రాజేష్

# శబరి,గోదావరి వరద బాధితులను ఆదుకునే ప్రయత్నంలో ప్రభుత్వం విఫలమైంది

## సర్పంచ్ పిట్టా రామారావు



**వి.ఆర్.పురం, తెలంగాణ ముచ్చట్లు :** శబరి,గోదావరి,వరదల్లో ప్రజలను ఆదుకునే ప్రయత్నంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సర్పంచ్ పిట్టా రామారావు, ఆరోపించారు.శనివారం రామవరం, పంచాయతీలో వరద బాధితులతో మాట్లాడిన మండల నాయకులు మండల నాయకులకుముందు వారి బాధలను గోడును చెప్పుకొని కన్నీళ్లు పెట్టుకున్నారు. చింతరేవుపల్లి,గ్రామంలో వరద బాధితులు,నెల,నెల ఇచ్చే రేషన్ బియ్యం ఇచ్చారు.తప్పు!వరద బియ్యం,ఇవ్వలేదని,మాఇళ్లలోకి 10అడుగుల లోతు వరకు నీరు వచ్చిందని గుట్టలే మాకు దిక్కని అరకొరక్కగా నిత్యావసరాలు ఇచ్చారని వారు ఆవేదన చెందుతున్నారు.ఈసందర్భంగా స్థానిక సర్పంచ్ పిట్టా రామారావు, మండల వైస్ ప్రెసిడెంట్ చిక్కాల బాలకృష్ణ( బాలు) మాట్లాడుతూ వరదలు వచ్చి సుమారు 10 రోజులు కావస్తుందని వరద బాధితులకు కనీసం,వరదబియ్యం ఇవ్వకపోవటం చాల బాధాకరమని,గతప్రభుత్వం వరదపట్ల చాలఅప్రమత్తంగా ఉండి వరదబాధితులను అన్నివిధాలుగా ఆదుకొని నాలుగు,ఐదు,రకాల కూరగాయలు,వంకాయలు, బెండకాయలు,టమాటా, పచ్చిమిర్చి, దుంపలు,క్యాబేజి, ఆనపకాయ,తోపాటు పాలు,బిస్కెట్స్,నిత్యావసర సరుకులు ఇచ్చిందని, అంతే కాకుండా 2000/-రూపాయలు తక్షన సహాయం ఇచ్చి వరద బాధితులను ఆదుకుందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. వరద బాధితుల టార్పాలిన్ లు అడిగితె గత సంవత్సరం ఇచ్చాము కదా! అని చెప్పటం విడ్డురంగా ఉందని ఎందుకంటే గుడారం వేసుకున్నాక గట్టిగ గాలి వాన వస్తే గుడారం చినిగి చిలికలుగా చినిపోతుందనే విష్యాన్ని అధికారులు గమనించాలని ఆయన అన్నారు.తక్షణమే వరద బాధితులందరికి గతంలో ఇచ్చిన వారికీ కూడా టార్పాలిన్ లు ఇవ్వాలని, వరదలు వచ్చి 10 రోజులు కావస్తుందని ఒకసారి మాత్రమే నిత్యావసరాలు ఇచ్చారని,అవికూడా అరకొర ఉల్లిపాయలు ఆలుగడ్డలు పప్పు మాత్రమే ఇచ్చారని,నీరు చుట్టూచేరిన గ్రామాలు అన్నిటికి నిత్యావసరాలు ఇవ్వాలని, వర్షాకాలం అందులోను వరదలు సమయం కాబట్టి వరద బాధితులు అందరికి దోమతెరలు ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించిన తక్షన సహాయాన్ని అందరికి వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముక్యంగా పోలవరం ముంపు గ్రామాలకు పోలవరం నష్టం పరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో అరకుపార్లమెంట్ కార్యదర్శి బొడ్డు సత్యనారాయణ,మండలం నాయకులు కోటం జయరాజు,ఎస్.సి సెల్ నాయకులు చీమల కాంతారావు,మాచర్ల వెంగలరావు, మోడెమ్ నరేష్,రేవు బాలరాజు వార్డు సభ్యులు గూటలా నవీన్, గుటల ముత్యాలరావు,మిల్లు దుర్గరావు,తదితరులు ఉన్నారు.

---



# జర్నలిస్టుల పై దాడులు చేస్తే సహించేది లేదు

### - సీఎం చంద్రబాబు & డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

### - జర్నలిస్టులపై దాడులు, జర్నలిస్టులకు బెదిరింపు కాల్స్ రావడం పై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ స్పందించారు

**విశాఖపట్నం, తెలంగాణ ముచ్చట్లు :**జర్నలిస్టులపై ఎవరైనా దాడులు చేసిన బెదిరింపులకు పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని అది పాలక పక్షమైన, ప్రతిపక్షమైన తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇక నుంచి జర్నలిస్టులపై దాడులు చేసే వారికి శిక్షలు కఠినతరం చేస్తామని జర్నలిస్టు సంఘాలకు హామీ ఇచ్చిన సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్.

# మాదకద్రవ్యాల నిర్మూలన చేసి సమాజాభివృద్ధికి పాటు పడాలని పిలుపునిచ్చిన అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబులవైష్ణవి





**ముదినేపల్లి, తెలంగాణ ముచ్చట్లు :** గురజ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల లోని విద్యార్థిని,విద్యార్డులతో అధ్యాపకులు, డాక్టర్ మనోజ్ అధ్యక్షతన ప్రధానమంత్రి మోడీ పిలుపుపై తల్లికి వందనం కార్యక్రమంలో భాగముగా మొక్కని నాటి మొక్కలగురించి తెలియచేసి విద్యారిని,విద్యార్థులకు అవగాహన కల్పించి గురజ గ్రామములో మాదకద్రవ్యాల నిర్మూలన ర్యాలీ నిర్వహించి అందరికీ అవగాహన కల్పిస్తూ యువత మత్తు పదార్థాలు,గంజాయి కి బానిసలై బంగారు జీవితం నాశనం చేసుకొని అనారోగ్యం సమస్యతో కుటుంబానికి తీరని లోటుగా జీవితం నాశనం చేసుకొంటున్నారని,ప్రతి ఒక్కరూ ఆరోగ్యముగా ఉండాలని,మాదక ద్రవ్యాలకి బానిసలు కావద్దని పిలుపునిస్తూ సమాజనికి మంచి చేయాలనే సంకల్పముతో తమవంతు సేవచేసున్నామని తెలిపారు.

## గోదావరి వరద బాధితులకు

# ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలి : అచ్చేనాయుడు




**కుక్కునూరు, తెలంగాణ ముచ్చట్లు :**వరద బాధితులకు పూర్తిస్థాయిలో సహాయ కార్యక్రమాలు అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. వేలేరుపాడు మండలం శివకాశీపురంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో వరద సహాయ చర్యలపై శనివారం రాష్ట్ర హోమ్ శాఖామంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి, జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడులతో కలిసి అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లడుతూ వరద బాధితులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సహాయ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నది ముఖ్యమంత్రి ఆశయమని, అందుకు అనుగుణంగా అధికారులు, సిబ్బంది పనిచేయాలన్నారు. బాధితులకు నాణ్యమైన ఆహారం అందించాలని, వరద సహాయ కేంద్రాలలో పారిశుధ్యం, వైద్య కేంద్రాలు ఉండాలన్నారు. వరద ప్రమాదం పూర్తి తగ్గేవరకూ అధికారులు అప్రమత్తతో ఉండాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ వంట నూనె, 5 రకాల కాయగూరలు కేజీ చొప్పున అందించాలని, వరద పూర్తి స్థాయిలో తగ్గిన అనంతరం పునరావాస కేంద్రాల నుండి వారి ఇళ్లకు వెళ్లే ప్రజలకు కుటుంబానికిఇ 3 వేల రూపాయలు చొప్పున అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ , జేసీ పి . ధాత్రిరెడ్డి, శాసనసభ్యులు చిర్రి బాలరాజు, చింతమనేని ప్రభాకర్, జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, డిపిఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పెట్రోల్ పోసుకొని యువకుని మృతి

### - కంచరపాలెం అమ్మాయిని వేధించాడు అంటూ

### - యువకునిపై పోలీస్ కేసు నమోదు చేసిన నేపథ్యంలో



**విశాఖపట్నం, తెలంగాణ ముచ్చట్లు :** విశాఖపట్నం తిక్కవానిపాలెం కు చెందిన యువకుడు రుషికొండ సమీపంలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన లో కూరం దాసు రోహిత్ కుమార్ ( 19) ఆసుపత్రి లో చికిత్స పొందుతూ నిన్న రాత్రి మరణించాడు. స్థానికుల సమాచారం ప్రకారం అమ్మాయిని ప్రేమ పేరుతో వేధించడం వల్ల అమ్మాయి తరుపు వారు కేసు పెట్టడంతో కంచర పాలెం పోలీస్ స్టేషన్ లో యువకుని పై కేసు నమోదు చేసి విచారణ పేరుతో పోలీసులు కొట్టి హింసించడం వల్ల మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు.వ్యక్తిగతంగా చాలా మంచి వాడని వీదిలో ఎవరితో ఎక్కువగా మాట్లాడేవాడు కాదని ఇంటర్ వరకు చదువుకొని ఏ సి మెకానిక్ గా పని చేస్తున్నాడని కుటుంబంలో ఇద్దరు కొడుకులలో పెద్ద కొడుకు రోహిత్ అని చిన్నవాడు 10 వ తరగతి చదువుతున్నాడు అని తండ్రి రాడ్ బెండింగ్ పనులు చేస్తుంటాడని తెలిపారు..అమ్మాయి ప్రేమలో పడి చివరకు పోలీసులు చేతిలో దెబ్బలు తిని అవమానంతో ఇలా అఘాయిత్యం చేసుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంటికి ఆసరాగా ఉంటాడని భావించిన కొడుకు తిరిగిరాని లోకానికి వెళ్లిపోయాడని తల్లి దండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. పోలీసు భారీ బందోబస్తు మధ్య యువకుని అంత్యక్రియలు జరగడం కొస మెరుపు.



# స్థానిక ఎన్నికలలో బిజేపి అభ్యర్థులు పోటీ చేయాలి

### - బిజెపి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి

**తెలంగాణ ముచ్చట్లు :** మిడ్జిల్ మిడ్జిల్ మండల అధ్యక్షుడు నరేందర్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశిస్తు మాట్లాడుతూ రేపు రాబోయే టటువంటి స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు సర్పంచులుగా వార్డు మెంబర్లుగా, ఎంపీటీసీగా, జెడ్పిటిసి గా పోటీ చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీని బలోపేతం చేసుకోవడం ద్వారా అసెంబ్లీ ఎన్నికలలో మన బిజెపి ఎమ్మెల్యే ను గెలిపించుకునే అవకాశం ఉంటుందని, తద్వారా తెలంగాణలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడుతుందనీ వారు అన్నారు. ఈ విధంగా స్థానిక సంస్థలలో అభ్యర్థులు గెలుపొందడానికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితి రెడ్డి , మనకి బాత్ జిల్లా కో కన్వీనర్ పోతుల రాజేందర్ రెడ్డి , సీనియర్ నాయకులు రవి గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి , శేఖర్ , మండల పార్టీ ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి రెడ్డి, శేఖర్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శులు వాసుదేవ్ , గిరిజన మోర్చా మండల అధ్యక్షులు నరేష్ నాయక్ , భూత్ అధ్యక్షులు జంగిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మీకష్టాల్లో మేము పాలుపంచుకుంటాం

### - గోదావరి వరద ఉధృతంగా ఉంది పునరావాసానికి తరలిరండి

### - తహాశీల్దార్&ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్





**వి.ఆర్.పురం, తెలంగాణ ముచ్చట్లు :** శబరి,గోదావరి,నదులఉధృతి పెరుగుతుంది,మీకష్టాల్లో మేము పాలుపంచుకుంటాం,పునరావాస కేంద్రాలకు తరలి రావాలని, వరరాచంద్రాపురం తహాశీల్దార్%ఒ%ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్,వరద బాధితులకు విజ్ఞప్తి చేశారు. శనివారం,రేఖపల్లిలోని వరదబాధిత పునరావాస కేంద్రాలను పరిశీలించి వారి సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు.నిత్యావసర సరుకుల,ఇచ్చారా!అని ప్రశ్నించారు.అన్నీ సక్రమంగా అందుతు న్నాయా!ఎవరికీ ఏ అవసరం వచ్చినా వెంటనే కంట్రోల్ రూమ్కి సమాచారం అందించాలని సూచించారు.పునరావాస కేంద్రాల్లో 100కుటుంబాలకు టార్పాలిన్లు,టార్చి లైట్స్,అందజేయడం జరిగిందని ఆయన వివరించారు.మీకోసం మేమున్నాం,అధికారులకు పూర్తి సహాయ సహకారాలు అందించి వీలైనంత త్వరగా శురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని వరద బాధితులను కోరారు.ఈపరిశీలన కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్, రాజవొమ్మంగి తహాశీల్దార్, ఎం.పి.డి.వో,మొదలగు వారు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సినిమా న్యూస్



# బులుగు ఫ్రాకులో ప్రగ్య మంటలు



అందం ఉంది .. ప్రతిభ ఉంది .. కొన్ని పెద్ద అవకాశాలు వచ్చాయి... కానీ ఎక్కడో తేడా కొట్టింది. కారణం ఏదైనా కానీ ప్రగ్య జైశ్వాల్ తాను ఆశించిన స్టార్ డమ్ ని దక్కించుకోలేకపోయింది. ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడం కోసం ఇంకా ఇంకా వేచి చూడాల్సిన పరిస్థితి. ఇటు సౌత్.. అటు నార్త్ రెండు చోట్లా ఇదే పరిస్థితి. పెద్ద స్టార్లు అవకాశాలు కల్పించినా కానీ తనకు విజయాలు కరువవ్వడం కెరీర్ పై తీవ్ర ప్రభావం చూపుతోంది. అయినా ప్రగ్యా మాత్రం నిరాశ చెందక తనవంతు ప్రయత్నాలను ఆపడం లేదు. ఇప్పటికీ తెలుగులో ప్రముఖ దర్శకనిర్మాతలకు ఈ భామ ఫీలర్స్ పంపుతూనే ఉంది. పలువురు అగ్ర హీరోల సరసన అవకాశం వచ్చినట్టే వచ్చి మిస్సయిందని ఇటీవల కథనాలొచ్చాయి. అయినా ఇవేవీ తనని ప్రభావితం చేయడం లేదు. ఎప్పటిలానే వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తూ ప్రగ్య తన అభిమానులకు టచ్ లో ఉంది. తాజాగా ప్రగ్య షేర్ చేసిన ఓ హాట్ ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేసింది. అందమైన నీలిరంగు మినీ దుస్తులలో ప్రగ్య ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా కనిపిస్తోంది. స్లీవ్ లెస్ డిజైనర్ ఫ్రాకులో ప్రగ్య అందచందాలను వర్ణించడానికి గమ్మత్తయిన పదాల్ని వెతుక్కోవాలి. ప్రగ్య కొత్త లుక్ ఇప్పుడు అంతర్జాలంలో వైరల్ గా దూసుకెళుతోంది. ప్రగ్యా స్టైలింగ్ గురించి యువతరం ప్రత్యేకంగా తరచి చూస్తోంది. మునుపటి కంటే బోల్డ్ ఫ్యాషన్ ఎంపికతో అందరి దృష్టిని ఆకర్షించింది. చివరిగా ఇలాంటి సిన్సియర్ ప్రయత్నాలు ఫలించి ఏదైనా కొత్త సినిమాని ప్రకటిస్తుందేమో చూడాలి.

# తమన్నా మళ్లీ అవే వైబ్స్.. డ్యాన్స్ ప్రాక్టీస్‌లోను



జైలర్ సినిమాలో తమన్నా చేసిన నువ్ కావాలయ్యా సాంగ్ ఎంత పాపులర్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మళ్లీ ఆ రేంజులో పాట కోసం అభిమానులు ఆసక్తిగా వేచి చూస్తుండగా ... బాలీవుడ్ మూవీ స్త్రీ 2 కోసం కూడా తమన్నా అలాంటి ఒక పాటలో నర్తించింది. ఇటీవలే ఈ పాటను విడుదల చేసింది టీమ్. ఇందులో తమన్నా డ్యాన్స్ మూవ్స్ కి యూత్ ఫిదా అయిపోయారు. మరోసారి కావాలా మూవ్స్ తో అదరగొట్టిందంటూ ఒకటే ప్రశంసలు కురిపించారు. తాజాగా తమన్నా ఈ పాట కోసం డాన్స్ ప్రాక్టీస్ చేస్తున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది. తమన్నా హార్డ్ వర్క్ డెడికేషన్ తో పాటు తనలోని వాడి వేడి గురించి వెబ్ లో ముచ్చట కొనసాగుతోంది. సౌత్ లో అరుదైన డ్యాన్సింగ్ క్వీన్ గా తమన్నాకు చక్కని గుర్తింపు ఉంది. దానికి తగ్గట్టుగా కొరియోగ్రాఫర్లు ఈ భామ నుంచి మంచి ఔట్ పుట్ ని రాబడుతున్నారనడంలో సందేహం లేదు. ఓవైపు కథానాయికగా నటిస్తూనే, స్పెషల్ నంబర్లతో తమన్నా బాగానే ఆర్జిస్తోంది. ప్రస్తుతం తమన్నా సెలక్టివ్ గా మాత్రమే నటిస్తోంది. తెలుగులో సినిమాలు పూర్తిగా తగ్గించింది. బాలీవుడ్ పైనే ఎక్కువ దృష్టి పెడుతోంది. నటుడు విజయ్ వర్మతో రిలేషన్ నేపథ్యంలో హిందీ చిత్రసీమకు తమ్మూ కట్టుబడి ఉందని ప్రచారం సాగుతోంది.

# ‘సీతారామం’ని మర్చిపోలేని మృణాల్!



2022 బ్లాక్ బస్టర్ మూవీ సీతారామంని ఎప్పటికీ మర్చిపోలేదు మృణాల్ ఠాకూర్. ఈ సినిమా విజయం ఈ బ్యూటీ కెరీర్‌కి ఆక్సిజన్ ని నింపింది. అలాంటి గొప్ప అవకాశం కల్పించిన వైజయంతి మూవీస్ ని, హను రాఘవపూడిని, అలాగే దర్శకుడు నాగ్ అశ్విన్ ని మృణాల్ ఎప్పటికీ మర్చిపోలేదు. ఈ సినిమాలో నటనకు గాను ఉత్తమ నటిగా మృణాల్ ప్రతిష్ఠాత్మక ఫిలింఫేర్ పురస్కారాన్ని గెలుచుకుంది. ఈ అవార్డును మరోసారి షేర్ చేసిన మృణాల్ తాజాగా మరోసారి వైజయంతిని తలచి వారికి ధన్యవాదాలు తెలిపింది. ఆసక్తికరంగా మృణాల్ ఇటీవల విడుదలై సంచలన విజయం సాధించిన కల్కి 2989 ఏడిలోను అతిథి పాత్రలో నటించిన సంగతి తెలిసిందే. వైజయంతి మూవీస్, నాగి మరో కీలక ప్రాజెక్టులో మృణాల్ కి అవకాశం కల్పించడంతో వారికి మరోసారి ధన్యవాదాలు తెలిపింది. వైజయంతి బ్యానర్ కి సర్వదా రుణపడి ఉంటానని మృణాల్ తన విధేయతను చాటుకుంటూనే ఉంది సోషల్ మీడియాల్లో. స్నేహితులు నా కోసం ఈ మినీ అవార్డ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు కూడా తెలియజేసింది ఇన్ స్టాలో. ప్రభాస్ సరసన ఛాన్స్? అదంతా అటుంచితే మృణాల్ తదుపరి ప్రభాస్ సరసన నటించనుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభాస్ కథానాయకుడిగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కించనున్న భారీ పీరియడ్ డ్రామాలో మృణాల్ ఠాకూర్ ఛాన్స్ దక్కించుకోనుందని కథనాలొస్తున్నాయి. ఇందులో ప్రభాస్ ప్రేమికురాలిగా మృణాల్ నటించే అవకాశం ఉందని చెబుతున్నారు. నిజానికి జాన్వీ కపూర్, రష్మిక మందన్న వంటి ఇతర అగ్ర నటీమణుల పేర్లను మేకర్స్ పరిశీలించారు. కానీ మేకర్స్ మృణాల్‌ను నటింపజేయడానికి ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. సీతా రామంలో యువరాణిగా మృణాల్ నటనకు ఎక్కువ స్కోర్ చేసింది. అందంగా కనిపించడమే కాకుండా హృదయాలను హత్తుకునే నటనను ప్రదర్శించింది. అందుకే దర్శకుడు మృణాల్‌ని తన తదుపరి పీరియాడిక్ డ్రామాలో హను తనను రిపీట్ చేస్తారని భావిస్తున్నారు.

# విశ్వంభర.. అఖిల్ నెక్ట్స్.. మ్యాటరేంటి?



అక్కినేని యువ హీరో అఖిల్ హీరోగా ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అవుతుంది. వివి వినాయక్ దర్శకత్వంలో అఖిల్ సినిమాతో హీరోగా టాలీవుడ్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చారు. మొదటి సినిమానే భారీ బడ్జెట్ తో హాలీవుడ్ రేంజ్ లో నిర్మించారు. కమర్షియల్ హీరోగాఅతనిని ఎస్టాబ్లిష్ చేయడానికి మంచి ప్లాట్‌ఫామ్ దొరికింది. అయితే ఆ సినిమా డిజాస్టర్ అయింది. తర్వాత విక్రమ్ కె కుమార్ దర్శకత్వంలో హలో మూవీ చేశారు. ఈసినిమా యావరేజ్ టాక్ సొంతం చేసుకుంది. నెక్ట్స్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో మిస్టర్ మజ్ను అంటూ ప్రేక్షకులను పలకరించారు. ఇది కూడా యావరేజ్ గానే నిలిచింది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ సినిమాతో అఖిల్ సక్సెస్ అందుకున్నారు. ఆ తర్వాత సురేందర్ రెడ్డి దర్శకత్వంలో పాన్ ఇండియా రేంజ్ లో చేసిన ఏజెంట్ సినిమా చేయగా అది బిగ్గెస్ట్ డిజాస్టర్ గా మారింది. ఈ సినిమా కోసంఅఖిల్ ఎంతో కష్టపడి, బాడీ చేంజ్ చేసుకున్నారు. భారీ యాక్షన్ సీక్వెన్స్ కూడా డూప్ లేకుండా చేశారు. అయినా కూడా కంటెంట్ లో దమ్ము లేకపోవడంతో ఈమూవీ డిజాస్టర్ అయ్యింది.

# జకార్తా ట్రాక్ పై శర్వానంద్ రేసింగ్!



యంగ్ హీరో శర్వానంద్ కి సరైన సక్సెస్ పడి చాలా కాలమవుతోంది. ఇటీవలే%-% మనమే %-%సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చినా అది ఆశించిన ఫలితం సాధించలేదు. దీంతో హీరోలో సక్సెస్ కసి మరింత పెరిగింది. ఛాన్సుల పరంగా ఢోకాలేదు. కానీ ఇదే పరిస్థితి ఇంకొంత కాలం కొనసాగితే మార్కెట్ పరంగా ముప్పు తప్పదు. ఈ నేపథ్యంలో తదుపరి సినిమాతో సక్సెస్ అందుకోవాలని గట్టిగానే పనిచేస్తున్నాడు. ప్రస్తుతం తన 36వ చిత్రం ఆన్ సెట్స్ లో ఉంది. దీనికి అభిలాష కంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. యూవి క్రియేషన్స్ నిర్మిస్తుంది. ఇందులో శర్వాకి జోడీగా మాళవిక నాయర్ నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఇండోనేషియ రాజధాని జకర్తాలో షూటింగ్ జరుపుకుంటోంది. జకార్తా ట్రాక్ లో శర్వానంద్ పై బైక్ రేసింగ్ యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. దిలీప్ మాస్టర్ ఆధ్వర్యంలో ఈ సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. ఆగస్టు రెండవ వారం వరకూ అక్కడే షూటింగ్ ఉంటుందని సమాచారం.సినిమాలో ఈ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇంత వరకూ శర్వానంద్ ఇలాంటి సన్నివేశాల్లో నటించలేదు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in “Mail I'd: telanganamuchatlu.in@gmail.com